


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 09-02-2020 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 132 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## దిశ చట్టం అమలుకు
# పటిష్ఠ చర్యలు



రాజమహేంద్రవరం: మహిళల రక్షణ లక్ష్యంగా రాష్ట్రంలో తొలి దిశ పోలీస్ స్టేషన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన రెడ్డి శనివారం ఉదయం రాజమండ్రి నగరంలో ప్రారంభించారు. నగరంలోని అశోక థియేటర్ సమీపంలో ఏర్పాటు చేసిన దిశ పోలీస్ స్టేషన్‌ను ఆయన శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించి, స్టేషన్లో నెలకొల్పిన వివిధ విభాగాలను పరిశీలించారు. తరువాయి 2లో..

- రాజమహేంద్రవరంలో దిశ పోలీసు స్టేషన్‌ను ప్రారంభించిన ఏపీ సీఎం వైఎస్ జగన్
- రాష్ట్ర చరిత్రలో ముఖ్య ఘట్టం
- మహిళల కోసం ఎస్ఓఎస్ యాప్ ప్రారంభం
- మృగాళ్లుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు
- ప్రత్యేక కోర్టులు, పోలీసు స్టేషన్‌ల ఏర్పాటు
- మంగళగిరి, విశాఖపట్నం, తిరుపతిలలో ఫోరెన్సిక్ ల్యాబ్‌ల ఏర్పాటు
- రాబోయే ఉగాది నాటికి 25 లక్షల ఇళ్ల స్థలాల పంపిణీకి చర్యలు
- త్వరలోనే పొదుపు సంఘాలకు సున్నా వడ్డీకే రుణాలు
- ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలోని కన్‌వెన్షన్ హాలులో వర్క్‌షాప్



మహిళలకు రక్షణగా నిలిచేందుకు దేశంలో ఎక్కడా లేని కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి దిశా యాక్ట్, దిశా యాప్, దిశా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసిన సీయం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పనిచేస్తున్నం దుకు గర్వపడుతున్నా..

– ఎ.పి.ఐ.ఐ.సి ఛైర్మన్ ఆర్.కె. రోజా





### సీఎం జగన్ మహిళా పక్షపాతి

**హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత**

రాజమండ్రి : మహిళల భద్రత కోసమే దిశ చట్టం పనిచేస్తుందని హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనల నుంచి వచ్చినదే దిశ చట్టం తరువాయి 2లో..

### దిశ చట్టంపై స్టేక్ హోల్డర్స్ కు శిక్షణ

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం షాహ్ని**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం షాహ్ని మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు చేసే 18 దిశ పోలీసు స్టేషన్లకు మినీ బస్సులు ఇచ్చామని అలాగే పరిశోధన అధికారులను నియమించడం జరిగిందని 18 పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులు మంజూరు చేయడం జరిగిందని 3 ఫోరెన్సిక్ ల్యాబ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.



### మహిళల రక్షణ భద్రత ధ్యేయంగా దిశ పోలీసు స్టేషన్లు

**రాష్ట్ర డిజిపీ గౌతమ్ సవాంగ్**

రాష్ట్ర డిజిపీ గౌతమ్ సవాంగ్ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో దిశ పోలీసు స్టేషను ఏర్పాటు చారిత్రక సంఘటనగా మిగిలిపోతుందని అన్నారు. సమాజంలో మహిళల రక్షణ భద్రత ధ్యేయంగా దిశ పోలీసు స్టేషన్లు పనిచేస్తాయని తరువాయి 2లో..

## భారత ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుకు ఘన స్వాగతం





విశాఖపట్నం : ఉదయం 9.40 గంటలకు ప్రత్యేక విమానంలో ఐఎన్ఎస్ డేగకు చేరుకున్న గౌ. భారత ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు అక్కడి నుండి ఈస్టర్న్ నేవల్ హెడ్ క్వార్టర్స్‌కు బయలు దేరారు.

ఐఎన్ఎస్ డేగ చేరుకన్న గౌ. భారత ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుకు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తూర్పు నావికాదళాధిపతి వైస్ ఆడ్మిరల్ అతుల్ కుమార్ జైన్, జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, నగర పోలీసు కమిషనర్ రాజీవ్ కుమార్ మీనా, విశాఖపట్నం మాజీ పార్లమెంటు సభ్యులు కంభంపాటి హరిబాబు, తదితరులు ఘన స్వాగతం పలికారు.

అనంతరం నేవీ సైనికుల నుండి గౌరవ వందనం ఆయన స్వీకరించారు. అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, విశాఖపట్నం ఆర్డీవో పెంచల కిషోర్, తదితరులు ఈ గౌరవ వందనంలో పాల్గొన్నారు.

## అమరావతిలో అసైన్డ్ భూములపై ఐటీ శాఖకు సీఐడీ లేఖ

అమరావతి: నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో అసైన్డ్ భూముల కొనుగోలుపై రాద్ధాంతం జరుగున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భూముల కొనుగోలులో నగదు లావాదేవీలపై విచారణ జరపాలని ఐటీ చీఫ్ కమిషనర్‌కు ఏపీ సీఐడీ అడిషనల్ డైరెక్టర్ సునీల్ కుమార్ లేఖ రాశారు. 2018 నుంచి 2019 వరకు 106 అనుమానాస్పద భూ లావాదేవీలు జరిగినట్లు ఈ లేఖలో సునీల్ తెలిపారు. వీటిలో రూ.2 లక్షలకు మించి నగదు లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. ఈ లావాదేవీలపై ఆదాయపు పన్ను చట్టం ప్రకారం విచారణ జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఐటీ చట్టాలను తరువాయి 2లో..

## ఏపీలో ఐపీఎస్ అధికారులకు
# పదోన్నతులు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు లభించాయి. 18 మంది ఐపీఎస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. సూపర్ టైం స్కేల్ ప్రకారం ఐపీఎస్‌లకు జీతాలు పెంచుతూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు ఐపీఎస్ అధికారులకు డీఐజీగా పదోన్నతి కల్పించింది. 1995 బ్యాచ్ అధికారులు అతుల్ సింగ్, ఆర్కే మీనాలకు అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2002 బ్యాచ్ ఐపీఎస్ అధికారులు సీహెచ్ శ్రీకాంత్, ఎ.ఎస్.ఖాన్, జె.ప్రభాకర్ రావు, డి.నాగేంద్రకుమార్ లకు ఐజీ ర్యాంకు హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

2006 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారులు కె. రఘురామ్, అకె రవికృష్ణ, సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఆర్.జయలక్ష్మి, జీవీజీ అశోక్ కుమార్, జి.విజయకుమార్, ఎస్.హరికృష్ణ, ఎం.రవిప్రకాశ్, ఎస్.వి.రాజశేఖర బాబు, కెవీ.మోహన్రావు, పీహెచ్డీ రామకృష్ణలకు డీఐజీలుగా ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది.

## తమిళులకు సమానత్వం, న్యాయం అందాలి

- ఇరుదేశాలు ఉగ్రవాదంపై పోరాడాలి
- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ : శ్రీలంకలోని తమిళులకు సమానత్వం, న్యాయం, శాంతి, గౌరవం లభించేలా గట్టి చర్యలు తీసుకోవాలని ఆ దేశ ప్రభుత్వాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోరారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా భారత దేశానికి వచ్చిన శ్రీలంక ప్రధాన మంత్రి మహీంద రాజపక్సతో మోదీ ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు.

సమైక్య శ్రీలంకలో తమిళుల ఆకాంక్షలను ఆ దేశ ప్రభుత్వం అర్థం చేసుకుంటుందన్న విశ్వాసం తనకు ఉందని మోదీ అన్నారు. తమిళులు సమానత్వం, న్యాయం, శాంతి, గౌరవాలను కోరుకుంటున్నారన్నారు. భారత దేశం, శ్రీలంక పొరుగు దేశాలని, అదేవిధంగా సన్నిహిత మిత్ర దేశాలని పేర్కొన్నారు. ఇరు దేశాలు ఉమ్మడి బంధాలను పెనవేసుకున్నాయన్నారు.

మన ప్రాంతంలో ఉగ్రవాదం అతి పెద్ద సమస్య అని మోదీ చెప్పారు. ఇరు దేశాలు కలిసికట్టుగా ఉగ్రవాదంపై పోరాడతాయని చెప్పారు. ఉగ్రవాదంపై పోరుకు సహకారాన్ని మరింత పెంచుకుంటామన్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో శ్రీలంకలో జరిగిన ఉగ్రవాద దాడులను గుర్తు చేసుకుంటూ, ఇటువంటి దాడులు శ్రీలంకకు మాత్రమే కాదని, యావత్తు మానవాళికి పెద్ద దెబ్బ అని తెలిపారు.

ప్రతి ప్రాంతంలోనూ భద్రత కానీ, ఆర్థిక వ్యవస్థ కానీ, సామాజిక ప్రగతి కానీ గతంతో భవిష్యత్తు పరస్పరం ముడిపడి ఉంటుందన్నారు. శ్రీలంకలో సుస్థిరత, భద్రత, సౌభాగ్యం భారత దేశానికి మాత్రమే కాకుండా యావత్తు హిందూ మహా సముద్ర ప్రాంతానికి ప్రయోజనకరమని తెలిపారు.

మహీంద రాజపక్స మాట్లాడుతూ తరువాయి 2లో..



## పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ



దేవరాపల్లి : పేద విద్యార్థుల విద్యను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని, హెచ్ పి సిఎల్ ఇంజనీర్ ఎన్.ఎమ్. ప్రతాప్ అన్నారు. శనివారం కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదిరెడ్డి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో, కోటాణ రాంబాబు మాస్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్ దాత, ప్రతాప్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ మెటీరియల్ 10వ తరగతి విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని, రూరల్ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇకపై ఈ సేవలను కొనసాగించడం జరుగుతుందని, ఈ స్టడీ మెటీరియల్ ను చక్కగా ఉపయోగించుకొని రానున్న పది పరీక్షలలో మంచి ఫలితాలను సాధించి, పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు చక్కని పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. చంద్రశేఖర్, భోజంకి శ్రీను, బి. సత్యం, ఆదిరెడ్డి చిన్న కన్నబాబు మాస్టర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం.....తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి వాసుడైన శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్కి శనివారం ప్రాకారసేవ ఘనంగా జరిగింది. ఉదయం 10 గంటలకు శ్రీ స్వామి,అమ్మవార్లను ప్రాధాన రాజగోపురం వద్దకు తోడ్కొని వచ్చి సర్వాంగ సుందరంగా తిర్చి దిద్దిన వెండి తిరుచ్చిపై ఆశినులు గావించి భక్తుల గోవింద నామస్మరణాలు,మేళ,తాళాలు సడుమ శ్రీ స్వామి,అమ్మవార్లను ముమ్మారు ప్రాధాన రాజగోపురం చుట్టూ ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో ఈవో త్రినాధరావు,ఏఈవో ప్రసాద్,సూనరింటెండెంట్ లక్ష్మణస్వామి,టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పధకానికి రూ.1,01,116/- విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు కూకట్‌పల్లి గ్రామానికి చెందిన యడ్లపాటి.లక్ష్మీనారాయణ రూ.1,01,116/- విరాళమును దేవస్థానం ఏఈవో ప్రసాద్ కి అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం మార్చి 8వ తేదీన బయవరపు.విశ్వనాధ్,సోదరి మౌనిక ల పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఏఈవో ప్రసాద్ అభినందించారు.

## శారదా నదిలో పడి వ్యక్తి మృతి



దేవరాపల్లి : దేవరాపల్లి గ్రామానికి చెందిన వైరిచర్ల గౌరీశంకర్ రాజు (52) శుక్రవారం రాత్రి శారదానది వద్దకు కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు శారదానది లో జారి మృతిచెందాడు. శుక్రవారం రాత్రి ఎనిమిది కావస్తున్న రాజు కనిపించకపోవడంతో, కుటుంబ సభ్యులు వీధిలోనూ, రోడ్లపై వెతికారు. రాజు శారదానదివైపు కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్ళాడు. అని కొందరు చెప్పడంతో నది తీర ప్రాంతంలో వెతగ్గా రాజు మృతదేహం లభ్యమైంది దీంతో భార్య నాగమణి, బంధువులు కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ విషయమై ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎస్ఐ బి. అంజిబాబు, కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చోడవరం తరలించారు.

# ఆదిత్య ప్రస్థాన్ 2020 విజయవంతం



విశాఖ సిటీః ఆంధ్రా యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కలాశాల ప్రాంగణంలో గల డా. వైవిఎస్ మూర్తి ఆడిటోరియంనందు నిర్వహించిన రాష్ట్ర స్థాయి మేనేజ్‌మెంట్ మీట్‌ను ఆదిత్య బిజినెస్ స్కూల్ రేసపువానిపాలెం వారు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవ సభకు విచ్చేసిన ముఖ్య అతిధి ప్రొ. కె.వి.ఆర్. మూర్తి మాట్లాడుతూ, మేనేజ్‌మెంట్ విద్య, నేటి ఆవశ్యకతను గూర్చి తెలిపారు. గౌరవ అతిధి జె. గోపాలకృష్ణ మాట్లాడుతూ తమ అనుభవాలను, కంపెనీలలో చేరబోయే విద్యార్థుకు పంచారు. కార్యక్రమానికి ప్రిసైడింగ్ ఆఫీసర్ హాజరయ్యారు. ఆదిత్య బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. కె. జగదీశ్వరరావు తెలిపారు. అనంతరం ప్రతిభా అవార్డులను అందజేశారు. వేదికను అలంకరించిన అతిధులు జ్యోతి ప్రజ్వలన గావించగా, ప్రార్థనా గీతంతో కార్యక్రమం మొదలైంది. ఈ కార్యక్రమంలో సుమారు 30 కళాశాలల నుంచి వచ్చిన 250 మంది బిబిఎ విద్యార్థులు హైర్లింగ్స్, మార్కెటాడో. కౌంటింగ్ హౌస్, బ్యాక్ బెంచర్స్, యునిక్ సెల్ఫీ అంశాలపై జరిగిన పోటీలలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన ముగింపు సభకు విచ్చేసిన డా. నిష్కించిన భక్తదాస్, ప్రెసిడెంట్, అక్షయపాత్ర ఫౌండేషన్ వారి చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. కుమార్, ఆదిత్య బిజినెస్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కెజికె పట్నాయక్, ఇన్‌ఛార్జి వి. పైడిరాజు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగినందుకు ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా. ఎన్. శేషారెడ్డి అభినందనలు తెలియజేశారు.



# ఉత్తమ విద్యార్థులుగా రాణించాలి




## గీతం అధ్యక్షులు ఎం. శ్రీభరత్

సాగర్‌నగర్ : అకట్టుకున్న విద్యార్థుల నృత్యాంశాలు డివైన్ టచ్ ప్లే స్కూల్ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని వుడా చిల్డ్రన్స్ ఎరినా థియేటర్ లో ఘనంగా నిర్వహించినాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతం విశ్వవిద్యాలయ అధ్యక్షులు ఎం.శ్రీభరత్ హాజరై జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు బాగా చదువుకొని ఉత్తమ విద్యార్థులుగా రాణించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని హితవు పలికారు. డివైన్ టచ్ ప్లే స్కూల్ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసిస్తూ మీ ఉన్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు.

డివైన్ టచ్ ప్లే స్కూల్ ప్రిన్సిపల్ నేహాదాస్ మాట్లాడుతూ ఉత్తమ విలువలతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. విద్యతోపాటు భక్తిని, సంస్కారాన్ని, పెద్దల ఎడల గౌరవాన్ని అలవరుస్తున్నట్లు పేర్కొన్నారు. గౌరవ అతిథిగా ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబాదాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. డివైన్ టచ్ ప్లే స్కూల్ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకొని విద్యార్థులచే ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక నృత్యాంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అంద జేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డివైన్ టచ్ ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ నేహాదాస్, ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబదాస్, ఇస్కాన్ పిఆర్ఓ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, డివైన్ టచ్ ప్లే స్కూల్, ఉపాధ్యాయినిలు, సిబ్బంది నగరానికి చెందిన ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## దిశ చట్టం అమలుకు పటిష్ట చర్యలు

ఈ పోలీస్ స్టేషన్లోని కౌన్సిలింగ్, ఇతర విభాగాలలో ఏర్పాటు చేసిన సేవలను రాష్ట్ర డిజిపి గౌతమ్ సవాంగ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరక్టర్ కృత్తికా శుక్లా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు, లైంగిక దాడుల నివారణకు రాష్ట్రంలో దిశ చట్టాన్ని తెచ్చామని, ఈ చట్టం పటిష్ట అమలుకు రాష్ట్ర వ్యాప్తంగా 18 దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 13 జిల్లాలతో పాటు విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాల్లో కూడా ఈ దిశ పోలీస్ స్టేషన్లు ఏర్పాటౌతున్నాయని, ఇందులో భాగంగా తొలి దిశ పోలీస్ స్టేషన్‌ను రాజమండ్రి నగరంలో ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రులు మేకతోటి సుచరిత, పిల్లి సుభాష్ చంద్రబోస్, పాముల పుష్ప శ్రీవాణి, మంత్రులు తానేటి వనిత, పినిపే విశ్వరూప్, కురసాల కన్నబాబు, ఎపిఐఐసి చైర్మన్ ఆర్కే రోజా సెల్వమణి, పార్లమెంట్ సభ్యులు వంగాగీత, మార్గాని భరత్ రామ్, రాష్ట్ర సిఎస్ నీలం సహానీ, దిశ పోలింగ్ స్టేషన్ల ప్రత్యేక అధికారిణి దీపక్ యం. పటేల్, సిఐడి డైరక్టర్ యం.సునీల్ కుమార్, జిల్లా కలెక్టర్ యం.మురళీధర రెడ్డి, జిల్లా ఎస్ పి అద్నాన్ నయీమ్ అస్మి, రాజమండ్రి అర్బన్ ఎస్ పి షిమోషి బాజ్ పాయ్, యంఎల్ఎలు ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి, రాపాక వర్రపసాద్, జొన్నలగడ్డ పుష్పవతి, శ్రీదేవి, రాజమండ్రి సబ్ కలెక్టర్ డా.యం.మ హేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. దిశ చట్టం అమలుకు ముందస్తు చర్యగా దిశ పోలీసు స్టేషను మరియు ఎఓఎస్ యాప్ ఏర్పాటు చేయటం రాష్ట్ర చరిత్రలో ఒక ప్రముఖ ఘట్టంగా నిలుచిపోతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సమీపంలోని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలోని కన్‌వెన్షన్ హాలులో దిశ చట్టంపై పోలీసు అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, తదితర అధికారులతో ఏర్పాటు చేసిన వర్క్ షాపులో ముఖ్యమంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ దిశ బిల్లును ఆమోదించిన తరువాత చట్ట రూపంలో తీసుకువచ్చేందుకు గానూ కేంద్ర ప్రభుత్వం అనుమతి కొరకు పంపించడం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. నిర్భయ కేసు తర్వాత కూడా ఇటువంటి నేరాలు జరగడం విచారకరం అన్నారు. దిశ చట్టం అమలులోకి వస్తే వేగంగా ఏడు రోజులలో విచారణ పూర్తి చేసి దోషులకు త్వరితగతిన శిక్ష పడేలా చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై మరియు బాలికలపై జరిగిన అత్యాచారాల గణాంకాలను వివరిస్తూ 2014 సంవత్సరంలో 13,549, 2015 సంవత్సరంలో 13,088, 2016లో 13,948, 2017లో 14,696, 2018లో 14,448 కేసులు నమోదు అయినట్టుగా తెలియచేశారు. అదే విధంగా రాష్ట్రంలో మహిళలపై జరిగిన మానభంగాల కేసులు గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ 2014 సంవత్సరంలో 937, 2015లో 1,014, 2016లో 969, 2017లో 1,046, 2018లో 1,096 కేసులు నమోదు కాగా బాలికలు మరియు చిన్న పిల్లలపై అత్యాచారాలు 2014లో 4,032, 2015లో 41,014, 2016లో 4,477, 2017లో 4,672, 2018లో 4,216 కేసులు నమోదు అయినట్టు తెలియచేశారు. ఈ గణాంకాలను చూస్తే చాలా విచారకరం అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో తీసుకున్న చర్యలు గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ 26 కోట్ల రూపాయలతో 13 ప్రత్యేక కోర్టులు మంజూరుకు చర్యలు తీసుకున్నట్లు తెలియచేశారు. 13 మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలియచేశారు. ఈ నెలాఖరులోపు ప్రతీ దిశ పోలీసు స్టేషన్లో ఒక డిఎస్పీ స్థాయి అధికారి, ఐదుగురు ఎస్ఏలు దాదాపు 40 మంది సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియచేశారు. మంగళగిరితో కలిపి విశాఖపట్నం, తిరుపతిలలో 31 కోట్ల రూపాయలతో 3 ఫోరెన్సిక్ ల్యాబ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియచేశారు. దిశ పోలీసు స్టేషన్ దిశ యాప్ ఎఓఎస్ ద్వారా ఆధునిక సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించడం జరుగుతుందని అన్నారు. ఎస్ఓఎస్ యాప్ ద్వారా 5,048 మొబైల్ టీమ్ లకు అనుసంధానం చేయడం జరుగుతుందని ఈ ఎఓఎస్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని ఉపయోగిస్తే 10 సెకన్ల కాలంలో ఆ మహిళలు లేక బాలికలను రక్షించడానికి అవకాశం వుంటుందని అన్నారు. రాబోయే ఉగాది నాటికి రాష్ట్రంలో మహిళ పేరున 25 లక్షల ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు మరియు పన్నులలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్టం చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. త్వరలోనే పొదుపు సంఘాలకు సున్నా వడ్డీకే రుణాలు ఇస్తామని తెలియచేశారు. రాష్ట్ర హోం శాఖామాత్యులు ఎమ్.సుచరిత మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల రక్షణ భద్రత గురించి సంవత్సరాల తరబడి మాట్లాడుతున్నవారే గాని చేతల్లో ఆచరణలో చూపింది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డే అని మంత్రి అన్నారు. దిశ చట్టం ముఖ్యమంత్రి ఆలోచనలో నుండే పుట్టినదని దాడులకు పాల్పడిన వారికి ఏవిధమైన శిక్ష విధించాలో చట్టంలో రూపొందించబడిందని మంత్రి అన్నారు. దిశ పోలీసు స్టేషన్ నిమిత్తం 87 కోట్ల రూపాయలు మంజూరు చేశారని మంత్రి కొనియాడారు. సాంకేతిక పరంగా ఆంధ్ర ప్రదేశ్ పోలీసులు ముందంజలో వున్నారని దిశ చట్టం గురించి మహిళలకే కాకుండా పురుషులకు కూడా అవగాహన కల్పించాలని దీనివలన దాడికి పాల్పడితే పడే శిక్ష ఎంత తీవ్రంగా వుంటుందో వారికి తెలుస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్రంలో దిశ చట్టం ఏర్పాటుపై యావత్తు మహిళాలోకం ముఖ్యమంత్రికి అభినందనలు తెలియచేస్తున్నారని అన్నారు. వన్ స్టాప్ సెంటర్ లో మహిళలకు మహిళా శిశు సంక్షేమ శాఖ, హోం, వైద్యశాఖ నుండి సహాయం అందుతుందని తెలియచేశారు. డిఐజి టెక్నికల్ పాలరాజు మాట్లాడుతూ ప్రతీ దిశ పోలీసు స్టేషన్లో జీరో ఎఫ్ ఐఆర్ అమలు చేయాలి. ఇంతవరకు 62 జీరో ఎఫ్ఐఆర్ లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. దిశ పోలీసు స్టేషన్ ఏర్పాటు ద్వారా 25 కేసులు ఇప్పటివరకు 7 రోజులలో పరిశోధన పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రి ఎఓఎస్ యాప్ ను ప్రారంభించారు. అలాగే ఇంటిగ్రేటెడ్ గైడెలెన్స్ ఆవిష్కరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ రీసెర్చ్ అధి కారి ఇ.దినేష్ దిశ చట్టంపై రచించిన పాటకు సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ సంగీతం సమకూర్చగా శ్రావణి, రజిత, ఐశ్వర్య ఆలపించారు. దిశ చట్టంపై జిల్లా సమాచార శాఖ దిశ చట్టం పై విబూది బ్రదర్స్ చే ఏర్పాటు చేసిన కార్యక్రమం ఎంతగానో ఆహుతులను చేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు పిల్లి సుభాష్ చంద్రబోస్, పుష్ప, రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కురసాల కన్నబాబు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, మత్స్యశాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ, రాజమ హేంద్రవరం ఎంపీ మార్గాని భరత్, కాకినాడ శాసనసభ్యులు వంగా గీత, అమలాపురం ఎంపీ సీ హెచ్.అనురాధ, అరకు ఎంపీ జి.మాధవి, మహిళా కమిషన్ చైర్మన్ వాసి రెడ్డి పద్మ, శాసన సభ్యులు జక్కంపూడి రాజా, డిసిసిబి చైర్మన్ అనంత ఉదయభాస్కర్, జక్కంపూడి విజయలక్ష్మి, దిశ పోలీస్ స్టేషన్ ప్రత్యేక అధికారి కృతిక, జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, రాజమహేంద్రవరం సబ్ కలక్టర్ వి.మహేష్ కుమార్, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అబిషిక్ కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

### సీఎం జగన్ మహిళా పక్షపాతి

అని ఆమె తెలిపారు. మహిళల భద్రత కోసమే సీఎం జగన్ దిశ చట్టాన్ని తీసుకొచ్చారని, మహిళలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ది అని ప్రశంసించారు. సీఎం జగన్ మహిళా పక్షపాతి అని మంత్రి తానేటి వనిత అన్నారు. దిశ చట్టం పట్ల ప్రతి మహిళా అవగాహన కలిగి ఉండాలని, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే 21 రోజుల్లోనే బాధితులకు న్యాయ జరిగేలా నిందితులకు శిక్ష పడుతుందని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా సీఎం జగన్ దిశా చట్టాన్ని తీసుకువచ్చారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని పేర్కొన్నారు. చట్టం అమలులకు పోలీస్ విభాగాన్ని పటిష్టం చేశామన్నారు. దేశంలోనే ఈ రోజు చారిత్రాత్మకమైన రోజని డీజీపీ గౌతమ్ సవాంగ్ పేర్కొన్నారు. దిశ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తీసుకొచ్చిందన్నారు. కేవలం చట్టం చేయడమే కాకుండా అమలు చేయడంలో కూడా ముందున్నామన్నారు. మహిళల భద్రత, సంరక్షణే ఈ చట్టం లక్ష్యమని తెలిపారు. సీఎం వైఎస్ జగన్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంలో తాము భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు.

### మహిళల రక్షణ భద్రత ధ్యేయంగా దిశ పోలీసు స్టేషన్లు

డిజిపి అన్నారు. దిశ చట్టం మహిళలు, బాలికలకు దిశ చట్టం కేవలం రక్షణ కల్పించటమే కాకుండా అనేక విధాలుగా తోడ్పాటు అందిస్తుందని తెలియచేశారు.

### అమరావతిలో అసైన్డ్ భూములపై ఐటీ శాఖకు సీఐడీ లేఖ

ఉల్లంఘిస్తూ అసైన్డ్ భూముల అమ్మకాలు, కొనుగోళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఐటీ శాఖను ఆయన కోరారు. దర్యాప్తు వివరాలను తమకు తెలియజేస్తే, తాము తదుపరి చర్యలను చట్టపరంగా తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా.. ఈ లేఖతో పాటు అసైన్డ్ భూముల కొనుగోలులో ఉన్న 106 మంది వ్యక్తుల పూర్తి వివరాలు, అడ్రస్‌లు, భూముల సర్వే నెంబర్లతో సహా ఐటీ చీఫ్ కమీషనర్‌కు సీఐడీ పంపింది.

### తమిళులకు సమానత్వం, న్యాయం అందాలి

తాను ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి అధికారిక పర్యటనలో భాగంగా భారత దేశానికి రావడం తనకు సంతోషం కలిగిస్తోందన్నారు. గత ఏడాది నవంబరులో శ్రీలంక అధ్యక్షుడు గొటబయ భారత దేశానికి వచ్చినపుడు, ప్రధాని మోదీతో జరిపిన చర్చల ఫలితాల ఆధారంగా నేడు తాను మోదీతో చర్చలు జరిపానని తెలిపారు. మోదీతో చాలా కీలక విషయాలపై చర్చించినట్లు తెలిపారు.

## సమన్వయంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారం

- నేవల్ డాక్‌యార్డ్ ఉద్యోగుల ఐక్యకార్యాచరణ
- ఎన్‌జిఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ కోధికారికి ఘన సత్కారం



విశాఖపట్నం: ఉద్యోగులంతా సమన్వయంతో ముందుకు సాగినప్పుడే సమస్యల పరిష్కారానికి అవకాశం కలుగుతుందని నేవల్ డాక్‌యార్డ్ కేటిబి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. శనివారం ఇక్కడ ఎన్ఏడి కాకాని నగర్ కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులంతా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సభ్యుల సమస్యల పరిష్కారంపై సుదీర్ఘంగా చర్చించారు. సంఘం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ పెండింగ్ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి ప్రణాళికా బద్ధంగా పరిష్కరించుకుందామన్నారు. మరో రెండు నెలల్లో అసోసియేషన్ నూతన భవనం వినియోగంలోకి తీసుకువచ్చేలా ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. దీంతో పాటు పదవీ విరమణ చేసిన సభ్యులను ప్రతీ మూడు నెలలకు ఒకేసారి సత్కరించుకునే విధంగా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, ప్రధాన కార్యదర్శి భాస్కరరావులు మాట్లాడుతూ సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. డాక్‌యార్డ్ కేటీబీ అసోసియేషన్ సంఘటితంగా సమస్యలు పరిష్కరించుకోవడానికి ముందుకు సాగుతుందన్నారు. వీలైనంత త్వరలో అసోసియేషన్ భవనం సభ్యులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు నూతన భవన నిర్మాణానికి తమ వంతు చేయూతనందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ హౌస్‌బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి కృష్ణారావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సన్యాశిరావుతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఇన్స్పైర్ మనక్ వైజ్ఞానిక ప్రదర్శనకు ప్రతిభా విద్యార్థుల ముగ్గురు ఎంపిక



సబ్బవరం : సబ్బవరం మండలం లోని ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఉన్న ప్రతిభ విద్యాలయం విద్యార్థులు ఇన్స్పైర్ మనక్ వైజ్ఞానిక ప్రదర్శనకు ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు స్థానిక ప్రతిభా విద్యాలయ కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ ,ప్రిన్సిపాల్ అన్సి జోసఫ్ శనివారం విలేకరులకు తెలిపారు. సీతమ్మధార ఎస్ ఎస్ ఎస్ పాఠశాల లో ఈ నెల 5, 6, 7 తేదీలలో నిర్వహించిన జిల్లాస్థాయి ఇన్స్పైర్ మనక్ వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో ప్రతిభ విద్యాలయంలో చదివినా విద్యార్థులు ఫ్లప్పింగ్ అండ్ సిర్లింగ్ మిషన్, ఫ్లప్పింగ్అండ్ వీరింగ్ మిషన్, సీడ్ ప్యాకర్స్ అండ్ డెస్ట్ క్లీనర్ మిషన్ సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన పోటీలో పాల్గొన్నారు 1 . కె అజయ్ శామ్యూల్ (తొమ్మిదో తరగతి), 2 . కోటాన నాగ ఝాన్సీరాణి (ఏడో తరగతి) 3. దొడ్డి మనోజ్( 9వ తరగతి) రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలియజేశారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో జరిగిన సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో 391 మంది విద్యార్థులు పాల్గొన్నారు రాష్ట్రస్థాయికి విజయనగరం జిల్లాలో ఏడుగురు విద్యార్థులు, విశాఖపట్నం జిల్లా లో 23 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు వారిలో ప్రతిభ విద్యాలయం నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ ఎంపికైన విద్యార్థులు ఫిబ్రవరి నెల 11, 12, 13 తేదీలలో జరుగు కడప జిల్లాలోని రాజంపేట లోని అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీలో రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారని తెలిపారు జిల్లాలో ఎంపికైన ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి పది వేలు నగదు , ప్రశంసాపత్రం, ఫీల్డ్ , ఏడో తారీఖున రాత్రి విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు . ఈ సందర్భంగా ప్రతిభ విద్యాలయం లో పాఠశాల కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, ప్రిన్సిపాల్ అన్సి జోసప్ ఎంపికైన ముగ్గురు విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కె .ధ్రువకుమార్, ఎస్. పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

## విశాఖను ఎగ్జిక్యూటివ్ రాజధానిగా చేయాలి

### ఎమ్మెల్యే అదీప్ రాజ్




సబ్బవరం : మూడు రాజధానులతో ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాలు అభివ ృద్ధి చెందుతాయని, విశాఖను ఎగ్జిక్యూటివ్ రాజధానిగా చేయాలని పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నంరెడ్డి ఆదీఫ్ రాజు పేర్కొన్నారు . రాష్ట్రంలో మూడు రాజధానులుకు ,విశాఖపట్నం పరిపాలనలో రాజధానికి మద్దతుగా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు ,కార్యకర్తలు అత్యధికంగా మహిళలు శుక్రవారం రాత్రి కాగడాల, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు . ఒక రాజధాని వద్దు 3 రాజధాని ముద్దు అని టిడిపికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ స్థానిక సీతారామ కళ్యాణ మండపం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా నిలుచున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ రాజు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం సర్వతోముఖ అభివ ృద్ధే ధ్యేయంగా ప్రతిపాదించిన పరిపాలన వికేంద్రీకరణ విధానాల వల్ల అన్ని ప్రాంతాల అభివ ృద్ధి చెందుతాయి అన్నారు

ఉత్తరాంధ్ర జిల్లాలు వెనకబాటుతనం పోగొట్టి అన్ని ప్రాంతాల అభివ ృద్ధి వికేంద్రీకరణ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విశాఖను రాజధానిగా ప్రకటిస్తే మాజీ సీఎం చంద్రబాబు నాయుడు తో సహా కొందరు నాయకులు దాన్ని వ్యతిరేకిస్తున్నారని వారు ఉత్తరాంధ్ర ద్రోహులుగా మిగిలిపోతారని విమర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోటాన రాము ,మాజీ ఆర్ఇసిఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణమూర్తి, బైలపూడి జయరాం, వనం అచ్చం నాయుడు, తుంపాల అప్పారావు, కోటాన వెంకటరమణ ,వేగి దివాకర్ ,దాడీ నూకరాజు, గొర్లి ఉమామహేశ్వరరావు ,సబ్బవరపు ముత్యాలనాయుడు, మోపాడ అప్పారావు గొర్లి అచ్చెన్నాయుడు, కర్రీ బాబు, సాలాపు వెంకటేశ్వరరావు ,కాపుశెట్టి శేషు, గవర శ్రీనివాసరావు, బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, సబ్బవరపు నాగభూషణం ,మండల సముద్రం, డి శ్రీనివాసరావు, పల్లా క ృష్ణ, శరగడం రాము, శరగడం అప్పలనాయుడు, బైలపూడి దేవుడు బాబు, పి శేఖర్, ఎల్ కేశవరావు ,బి పద్మ , తదితరులు పాల్గొన్నారు

## దిశ చట్టంపై వీడియో కాన్ఫరెన్స్

విశాఖపట్నం: ప్రారంభోత్సవ తేదీ ఖరారైన వెంటనే విశాఖలో దిశ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించనున్నామని విశాఖ నగర సీపీ ఆర్కే మీనా తెలిపారు. శనివారం నగర కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాలులో దిశ చట్టంపై ప్రభుత్వం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయనతో పాటు డీసీపీ రంగారెడ్డి, పలువురు అధికారులు, మహిళ మిత్రలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర సీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటికే పోలీస్‌స్టేషన్‌ల ఏర్పాటు, వాహనాలు, కోర్టులు, పిపీలు, ఫొరెన్సిక్ ల్యాబ్‌ల కోసం నిధులు మంజూరు చేసిందని వెల్లడించారు. రాష్ట్రంలో తిరుపతి, విశాఖల్లో కొత్తగా ఫొరెన్సిక్ ల్యాబ్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. డయల్ 100 కూడా చురుగ్గా పనిచేస్తోందని.. ఫిర్యాదు అందిన వెంటనే 3 నుంచి 5 నిమిషాల్లో సిబ్బంది చేరుకుంటున్నారని చెప్పారు. విశాఖ లో ఇద్దరు డిఎస్పీలు, ఐదుగురు ఎస్‌ఐలు, ఆరుగురు హెచ్‌సీలు, 38 మంది మహిళా కానిస్టేబుళ్ల తో దిశ పీఎస్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆధునాతన విదేశీ పరికరాలతో మార్చి చివరి నాటికి ఫొరెన్సిక్ ల్యాబ్ అందుబాటులోకి వస్తోందన్నారు. ప్రస్తుతం కంట్రోల్ రూమ్‌లో అన్ని భాషలపైన అవగాహన కలిగిన సిబ్బంది ఉన్నారని సీపీ ఆర్కే మీనా పేర్కొన్నారు.

### ఉగాదికి నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ

గొలుగొండ: ఉగాదికి అర్హులైన నిరుపేదల ఇళ్ల స్థలాల పంపిణీకి అన్ని చర్యలు తీసుకుంటున్నామని నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మీశివజ్యోతి అన్నారు. శనివారం ఇళ్ల స్థలాల విషయమై చర్చించారు.

## ఒకే రాజధాని వద్దు.. మూడు రాజధానులు ముద్దు..

### వైయస్సార్ యువ నాయకులు గొడ్డేటీ మహేష్



కొయ్యూరుః మండలంలో వెలగలపాలెం గ్రామంలో గొడ్డేటీ మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ మూడు రాజధానుల వల్ల వచ్చే అభివృద్ధిని గ్రామ ప్రజలకు వివరించారు. విశాఖపట్నం జిల్లాలో గిరిజన ప్రాంతం అంతా మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. మూడు రాజధానులు విషయంలో ముఖ్యమంత్రి సాహసోపేతమైన నిర్ణయాన్ని ప్రకటించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు దేముడా మసీదులో ప్రార్థనలు



కొయ్యూరుః మండలంలో వెలగలపలెం, నడింపాలెం, పంచాయతీ పరిధి గ్రామాలలో వై ఎస్ ఆర్ సి పి నాయకులు గొడ్డిటి మహేష్ ఆధ్వర్యంలో పలు చరిలలో, దుర్గమ్మ ఆలయాలు, మసీదులో ప్రార్థనలు చేశారు .మూడు రాజధానుల విషయంలో చంద్రబాబు నాయుడుకి ,మంచి బుద్ధి ప్రసాదించాలని దేవుళ్లకు వేడు కొన్నట్లు వారు తెలిపారు. రాజధాని విషయంలో చంద్రబాబు నాయుడు అవలంబిస్తున్న తీరును ముక్తకంఠంతో ప్రజలందరూ ఎదుర్కోవాలి అన్నారు. శనివారం రాజమండ్రిలో దిశ పోలీస్ స్టేషన్ ప్రారంభించి కొన్ని కోట్లమంది మహిళలకు రక్షణ కల్పించిన జగనన్నకు ,మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే . సత్తిబాబుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని

### పూజలు చేసిన వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్




విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా మూడు రాజధానులకు మద్దతుగా వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బి.కాంతారావు ఆధ్వర్యంలో ముందుగా సంపత్ వినాయక టెంపుల్‌లో పూజలు చేసి అనంతరం కొబ్బరికాయలు కొట్టడం కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రివర్యులు శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు, వి.ఎమ్.ఆర్.డి.ఏ. ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, నగర అధ్యక్షులు సి.హెచ్.వంశీక్రిష్ణ శ్రీనివాస్, విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల పాల్గొన్నారు. పర్యాటక శాఖా మంత్రివర్యులు శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ రాష్ట్ర వికేంద్రీకరణలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి విశాఖపట్టణాన్ని పరిపాలనా రాజధానిగా ప్రకటిస్తే, దానిని చంద్రబాబు నాయుడు తన సామాజికవర్గం, తన బినామీల ప్రయోజనాల కోసం విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా వద్దని అడ్డుపడుతున్నారని, ఉత్తరాంధ్ర ద్రోహి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ నేపథ్యంలో సంపత్ వినాయక గుడిలో పూజలు చేసి దేవుడు చంద్రబాబులోకి ప్రవేశించి మంచి బుద్ధి ప్రసాదించాలని, దేవుని పూజించి ఈ రోజు కొబ్బరికాయలు కొట్టినట్లు వారు తెలిపారు.

వి.యం.ఆర్.డి.ఏ. ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతం తరతరాలుగా వెనుకబడిన ప్రాంతమని, ఉపాధికోసం చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, ముంబాయి, కలకత్తా, ఢిల్లీ వంటి ప్రదేశాలకు భవన నిర్మాణ కార్మికులుగా వలసపోతున్నారని విశాఖని పరిపాలనా రాజధాని అవటం వలన వారందరికి ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఓట్లతో గెలిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్.ఎల్.ఏ. మరియు ఎమ్.ఎల్.సి.లు ఉత్తరాంధ్రకు వెన్నుపోటు పొడవటం దారుణమన్నారు. తక్షణమే ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ ఎమ్.ఎల్.ఏ & ఎమ్.ఎల్.సిలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బి.కాంతారావు మాట్లాడుతూ... విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా ప్రకటించటం వలన పరిశ్రమలు వచ్చి ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రకటించారో లేదో టి.సి.ఎస్.లాంటి సాఫ్ట్‌వేర్ కంపెనీలు క్యూలు కడుతున్నాయని అన్నారు. తద్వారా వలసలు ఆగిపోయి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

ఈ కార్యక్రమాలలో వై.యస్.ఆర్.సి.పి. రాష్ట్ర నాయకులు: కొయ్య ప్రసాద్ రెడ్డి, వై.యస్.ఆర్.సి.పి. రాష్ట్ర కార్యదర్శి: రొంగలి జగన్నాథం, నగర మహిళా విభాగం అధ్యక్షురాలు గరికిన గౌరి, నగర మైనారిటీ సెల్ అధ్యక్షులు:హరీష్‌గారు, వై.యస్.ఆర్.సి.పి.నాయకులు గుంటూరు నరసింహమూర్తి మరియు వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం అరకు పార్లమెంటు అధ్యక్షులు:టి.సురేష్‌కుమార్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శులు: ఎమ్.కళ్యాణ్, బి.జోగారావు, కె.ధీరజ్, విద్యార్థి నాయకలు: సిహెచ్.క్రాంతికిరణ్, రంజిత్, నిషేక్, సాయిక్రిష్ణ, లీలాకృష్ణ, వెంకటేష్, త్రినాథ్, రవి, నవీన్‌దాస్, విజయక్రిష్ణ, తరుణ్, శివ మరియు అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరంలో ప్రకృతి ఆధారిత మిద్దెతోటలు

### విశాఖ నగరంలో ప్రకృతి ఆధారిత ఉత్పత్తులు అమ్మకానికి ప్రోత్సాహం కల్పిస్తా అని పర్యాటక శాఖ మాత్యులు



విశాఖపట్నం : ముత్తంశెట్టి శ్రీనివాస్ ప్రకటించారు. శనివారం ఉదయం మిద్దె తోట లో కూరగాయలు పండిస్తున్న వారి సభలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు పర్యావరణ హితంగా జీవించాలని కోరారు. ప్రకృతి ఆధారిత వ్యవసాయం చాలా అవసరమన్నారు. తాను సైతం చిన్న తనం నుంచి వ్యవసాయం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం తమ విద్యా సంస్థల్లోనూ, పొలాల్లోనూ ప్రకృతి ఆధారంగా వ్యవసాయం చేసేందుకు ఏర్పాటు చేస్తాను అన్నారు. ఈ విధానంలో పంటలు పండించే వాళ్లందరికీ ప్రోత్సాహం కల్పిస్తామన్నారు. నగరంలోనూ మిద్దెతోట లు పెంచడానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రసాయనాలతో పండించిన పంటల వల్ల వస్తున్న హాని, అనారోగ్యం ప్రతి ఒక్కరూ తెలుసుకున్నారని, అందుకే రసాయనాలు లేకుండా గో ఆధారిత వ్యవసాయం చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తో మాట్లాడి ఈ సంఖ్య ఇంకా పెరగటానికి కృషి చేస్తామన్నారు. నగరంలో మిద్దెతోటలు పెంచుతున్న వారికి చిరకాలంగా అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఉషా గజపతిరాజు మాట్లాడుతూ నగరంలో మిద్దె తోటల పెంచుతున్న వారికి ఎదురవుతున్న సమస్యలను వివరించారు వాటికి పరిష్కారాలు కూడా తెలియజేసారు.

గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న వారికి సహాయ సహకారాలు అందిస్తున్న మాట్లాడుతూ ప్రకృతి ఆధారిత వ్యవసాయం సునాయాసంగా చేయవచ్చన్నారు. అందుకు అవసరమైన మెళకువలు ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి అన్నారు. వ్యవసాయం అనేది నిరంతరంగా అభ్యసించే విద్యని, నిరంతర పరిశీలన తోనే మనం నష్టం చేసే

క్రిమికీటకాలను అంత ఉంచగలరని దీనికి రసాయనాల వినియోగం అవసరం లేదని పేర్కొన్నారు. డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ మిద్దె తోటలు పెంచడం చాలా సులభతరం అన్నారు. మిద్దె తోటలు పెంచడం వల్ల భవనాలు ఎటువంటి నష్టం జరగదన్నారు. మనం వినియోగించే మట్టితో పాటు కూరగాయల వ్యర్థాలు ఎండు ఆకులు, కొబ్బరి పొట్టు వినియోగించడం ద్వారా చాలా తేలికగా ఉంటుందన్నారు. అంతేకాక తేమ ఎక్కువ సమయం

మొక్కలకు నీరు అందించడానికి ఉపకరిస్తుంది అన్నారు. విశ్రాంత టెలికం అధికారి కె ఎమ్ రావు మాట్లాడుతూ తన ఇల్లు పైకప్పు మీద పెంచుతున్న కూరగాయల తోట చూడటానికి వేలాది జనం వస్తుంటారని వారికి వివరిస్తుంటామన్నారు. రోజుకి పది నిమిషాలు సమయం వెచ్చిస్తే మనం మన ఇంటి వద్ద ఆరోగ్యకరమైన కూరగాయలు పండించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఆర్గానిక్ మేళా ఆహ్వాన సంఘం అధ్యక్షులు సత్తి రామకృష్ణారెడ్డి, ఆల్వార్ దాస్ విద్య సంస్థల ప్రతినిధి రవీంద్ర, కన్వీనర్ ఎం యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు.



# విజయభాను సంపాదకీయం

## రాజనీతిజ్ఞత

బీజేపీ ఒక ఓటు.. రెండు రాష్ట్రాలు.. అంటూ అనేక సందర్భాలలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఒక ఎన్నికల అంశంగా చూసిందే తప్ప, అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోలేదు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే మోదీ ప్రభుత్వం తెలంగాణ ఆకాంక్షలను గుర్తించాలె. విభజన చట్టంలోని సమస్యలను పరిష్కరించాలె. విభజన చట్టంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దాలె. కానీ ఆరేండ్లయినా తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. దశాబ్దాలుగా తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దే చర్యలను చేపట్టనే లేదు. ప్రధాని మోదీ ఇంతగా మన తెలంగాణను అవమాన పరుస్తుంటే, మన రాష్ట్రానికి చెందిన బీజేపీ నాయకులు మౌనంగా ఉండకూడదు. ప్రధాని మోదీ రాజ్యసభలో కశ్మీర్ అంశంపై మాట్లాడుతూ మోకాలికి, బోడిగుండుకు ముడిపెట్టినట్టు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహనా రాహిత్యా న్ని సూచిస్తున్నాయి. ప్రధాని పదవిలో ఉన్న నాయకుడు ఇంత అర్థరహితంగా మాట్లాడకపోవలసింది. ఒక రాష్ట్రం పట్ల, ఒక జాతి ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం పరిపాలకుడి లక్షణం కాదు. జమ్ముకశ్మీర్ అంశంపై తమ నిర్ణయం ప్రజాస్వామ్యబద్ధమే అయితే అదే విషయాన్ని సాకల్యంగా వివరించి ఉండవచ్చు. కానీ చర్చతో సంబంధం లేకుండా తెలంగాణ అంశాన్ని ప్రస్తావించి ఇక్కడి ప్రజలను అవమానించడం రాజనీతిజ్ఞత అనిపించుకోదు. ప్రధాని గతంలో ఒకసారి లోక్‌సభలో- తల్లిని చంపి బిడ్డను బతికించారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం గురించి, రాష్ట్ర ఏర్పాటు కోసం సాగిన సుదీర్ఘ చర్చల ప్రక్రియ గురించి మోదీకి అవగాహన లేకపోతే తమ పార్టీ సీనియర్ సభ్యులను ఎవరినైనా అడిగి తెలుసుకోవచ్చు. వాస్తవాలు తెలుసుకోవాలన్న ఆసక్తే ఉంటే, తెలంగాణ నాయకులే వివరించేవారు. కానీ విషయ పరిజ్ఞానం లేకుండా ఆంధ్రా లాబీ చేసిన ఆరోపణలనే ఉటంకించకపోవలసింది. తెలంగాణ ఏర్పాటును సమర్థించిన అనేక పార్టీలలో బీజేపీ కూడా ఒకటి. రాజకీయ లబ్ధి కోసమే అయినా బీజేపీ అనేక సందర్భాలలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ఇచ్చింది. ఇందుకనుగుణంగా ఆ పార్టీ జాతీయ కార్యవర్గం తీర్మానం చేసింది. పార్లమెంటులో కూడా బీజేపీ మద్దతుతోనే తెలంగాణ బిల్లు ఆమోదం పొందిందనేది కూడా మోదీకి తెలువదా? తెలిసి మాట్లాడినా తెలువక మాట్లాడినా, మోదీ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవి. తెలంగాణ బిల్లు ఆమోదం సందర్భంగా పార్లమెంటులో తలుపులు మూసి, టీవీ ప్రసారాలను నిలిపివేసిన విషయాన్ని ప్రధాని మోదీ గుర్తు చేశారు. కానీ ఇటువంటి అసాధారణ చర్య ఎందుకు తీసుకోవలసి వచ్చిందనే కనీస అవగాహన ప్రధానికి లేదా? పెప్పర్ స్ప్రే ఉదంతం ఆయనకు తెలువదా? తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై జరిగినంత చర్చ ఏ అంశంపైనా జరుగలేదు. దశాబ్దాల తరబడి ఉద్యమాలు జరిగాయి. బీజేపీ సహా దేశంలోని ప్రధాన రాజకీయపక్షాలన్నీ తెలంగాణ ఏర్పాటును సమర్థించాయి. అయినప్పటికీ కొద్ది మంది ఎంపీలు రాష్ట్ర ఏర్పాటును అడ్డుకోవడానికి పార్లమెంటులో దౌర్జన్యానికి దిగారు. వీరి కుచేష్టల వల్ల దేశం పరువు పోకూడదనే ఉద్దేశంతోనే ప్రసారాలను నిలిపివేశారు. ఇదంతా జరుగుతున్నప్పు డు తెలంగాణ ఏర్పాటు బిల్లుకు బీజేపీ నాయకత్వం మద్దతు తెలిపింది. ఈ వాస్తవాలను గుర్తించ నిరాకరిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ పదేపదే తెలంగాణ ఏర్పాటు ఏదో అక్రమంగా జరిగినట్టు మాట్లాడటం దారుణం. అధికార ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీలు రెండూ తెలంగాణ ఏర్పాటు బిల్లుకు మద్దతు ఇచ్చిన తరువాత ఇక సభలో అమోదం పొందదనే ప్రస క్తే లేదు. కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన నేపథ్యంలో- అన్నిపక్షాలతో చర్చలు జరిపిన అనంతరం నాటి హోం మంత్రి చిదంబరం పార్లమెంటులో ప్రకటన చేస్తే, అర్ధరాత్రి చేశారంటూ కుతర్కాన్ని ముందు తెచ్చిన ఘనత ఆంధ్రా నాయకులది. మళ్లా శ్రీకృష్ణ కమిటీ వేయడం చర్చలు సాగించడం గమనిస్తే, సంప్రతింపుల ప్రక్రియ ఏ మాత్రం హడావుడి లేకుండా నిమ్మళంగా సాగిందనీ, అందరిని కలుపుకపోయారని తెలిసిపోతుంది. విభజన చట్టాన్ని పరిశీలించినా, దానిని ఆంధ్రా నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రూపొందించారని తెలిసిపోతుంది. అయినా ప్రధాని స్థాయి నాయకుడు ఆంధ్రా నాయకుల ప్రచారాన్ని వల్లెవేయడం కాదు, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలె. వాజపేయి ప్రభుత్వం మూడు కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేయలేదా అని మోదీ చెప్పుకోవడం మరీ వింతగా ఉన్నది. మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేశారు కానీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయలేదు కదా! అప్పటికే ఎంతోకాలంగా బలమైన డిమాండ్ ఉన్నప్పటికీ ఆంధ్రా లాబీ ఒత్తిడికి లొంగిపోయి బీజేపీ కనీసం ఈ అంశాన్ని చేపట్టలేదు.

## మహా వైకుంఠనారాయణ యాగం గోడ పత్రిక ఆవిష్కరణ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవ స్థానం ఆద్వర్యంలో...

మార్చి 11వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనున్న 'చతుర్వేద హవనసహిత పంచాయతన పూర్వక త్రిపద్విభూతి మహావైకుంఠనారాయణ యాగం' గోడ పత్రికను శనివారం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి.త్రినాధరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పిఏలు బండారు. సత్యవతీదేవి, భ్రమరాంబ, పిఆర్వో కొండలరావు, సూపరింటెండెంట్ రమణ,ఈఈ నూకరత్నం, జల్లూరి సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థలు ఆదర్శప్రాయం

### సార్క్ నేషన్స్ అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆంధ్ర ప్రదేశ్ చైర్మెన్ కంచరాన కిరణ్ కుమార్



కంచరపాలెం : సేవ కార్యక్రమంలో స్వచంద సంస్థలు ఆదర్శ ప్రాయమని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆంధ్ర ప్రదేశ్ ఛైర్మెన్ కంచరాన కిరణ్ కుమార్ పెర్కొన్నారు. ఈ మేరకు సాయి సాయింతిక పౌండేషన్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురష్కరించుకొని ట్రస్ట్ పౌండర్ చిన్న రాజారావు ఆధ్వర్యంలో జివిఎంసి 41 వ వార్డు పరిది అశ్వనిపాలెం వద్ద నున్న జీవీఎంసీ ప్రాధమిక పాఠశాలలో విద్యార్థులకు స్టేషనరీ సామగ్రి, నోట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన సార్క్ నేషన్స్ అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆంధ్ర ప్రదేశ్ ఛైర్మెన్ కంచరాన కిరణ్ కుమార్ విద్యార్థులకు స్టేషనరీ సామగ్రి, నోట్ పుస్తకాలను అందజేసారు. ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ ట్రస్ట్ పేరున సేవ కార్యక్రమలు చేపట్టడం అబినందనీయమని అన్నారు. పౌండేషన్ కు తమవంతు సహయ సహకారాలు అందిస్తామని పెర్కొన్నారు. సాయి సాయింతిక పౌండేషన్ ఐదు వసంతాలు పూర్తయి ఆరోవ వసంతం లోకి అడుగు పెడుతున్న సందర్బంగా వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో అనాథ శరణాలయాలు, వృధాశ్రమాలకు నిత్యవసర వస్తువులు తదితర సామగ్రి ని అందజేయడం జరిగిందని రానున్న రోజుల్లో సేవ కార్యక్రమాలను విస్తృతంగ నిర్వహించనున్నట్లు ట్రస్ట్ పౌండర్ చిన్న రాజారావు ఈసందర్బంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఖాదీ బండారు సూపర్ వైజర్ లక్ష్మణరావు , రాజేశ్వరి , రాంబాబు , దాడి రామకృష్ణారావు, శ్రీకాంత్, టీడీపి వార్డు నాయకుడు పెంట కోట అజయ్ బాబు, వైసీపీ వార్డు నాయకులు ముర్రివాని నానాజీ తది తరులు పాల్గొన్నారు.

## ధ్యానం ఆరోగ్యానికి మానసిక ఉల్లాసానికి చాలా మంచిది

### శ్రీకృష్ణా ధ్యానకేంద్రం ముగింపు సభలో పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు



పూతిక వలస గ్రామంలో బ్రహ్మర్షి పత్రీజీ ఆధ్వర్యంలో జరుగుతున్న ధ్యాన కేంద్రానికి విచ్చేసి వారి అనుభవాలు తెలుపుతున్న విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు

అనంతగిరి : మండలంలో గల గుమ్మ కోట పంచాయతీ లో పూతిక వలస గ్రామంలో బ్రహ్మర్షి పత్రీజీ ఆద్వర్యాన ద్యాన కేంద్రం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గణబాబు మాట్లాడుతూ ధ్యానం ఆరోగ్యా నికి,మానసిక ఉల్లాసానికి చాలా మంచిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ద్యాన పిపాసకులు పత్రీజీ గాని కొనియాడారు, ఈకార్యక్రమం నిర్వహించి న,వారందరకీ పత్రీజీ సతీమణి శాలువాలు, బహుకరించారు, ఈ కార్య క్రమంలో అనంతగిరి మాజీ మండలాద్యక్షుడు శెట్టి గంగాధర్ స్వామి మాట్లాడుతూ ఏజెన్సీలో మారుమూల గ్రామాల్లోకి వచ్చి ధ్యానం వలన వచ్చే లాభాలు గురించి మా గిరిజనులకు చెప్పి వారిని శాఖాహారులు గా చేస్తున్నందుకు పత్రిజీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## దానమహిమ.....



దానం చెయ్యాలని మనలో ఏ కొద్ది మందికో ఉంటుంది. చాలా మందికి దానం చెయ్యడం వల్ల వచ్చే ఫలితం తెలియక దానధర్మాలు చేయకుండా జీవితం సాగిస్తుంటారు. మన వాంగ్మయ సర్వస్వం చేసిన ధర్మం వల్లే మనకు కామితార్థాలు అన్నీ సమకూరతాయని తెలియజేస్తోంది. ఈ విషయాన్ని తెలుసుకొన్న ఒక వ్యక్తి జీవితం ఎంతగా మారిపోయిందో తెలిపే కథే ఇది. బలి చక్రవర్తి గురించి అందరికీ తెలిసే ఉంటుంది. ఆ బలి చక్రవర్తి గతజన్మ వృత్తాంతం ఎ ఇది... బలి చక్రవర్తి సాక్షాత్ శ్రీమహావిష్ణువుకే మూడు అడుగుల భూమిని దానం చేసిన మహనీయుడిగా, గొప్ప దాతగా చరిత్రలో నిలిచిపోయాడు. అతనికి అంతటి గొప్ప అవకాశం రావటానికి కారణం తను గతజన్మలో చేసుకొన్న పుణ్యమే. బలి చక్రవర గతజన్మలో ఒక దరిద్రుడు. అతను నాస్తికంగా ఉంటూ వేదపండితులనూ దేవతలనూ నిత్యం దూషిస్తూ తిరుగుతుండేవాడు. అతను దరిద్రుడే ఐనా వేశ్య లోలుడు. ఒక సారి వేశ్యా సంగమానికి సిద్ధమై ఎలాగో తను సంపాదించిన తాంబూలం, సుగంధ ద్రవ్యాలూ, శ్రీ చందనం, కర్పూరం, మల్లె పూలూ ఇత్యాది భోగవస్తువులను ఒక సంచీలో పెట్టుకొని వేశ్యావాటిక కి బయల్దేరాడు. మార్గమధ్యంలో కాలుజారి నేలమీద పడ్డాడు. అలా పడేటప్పుడు తన తలకి బలంగా గాయమయ్యి మూర్ఛపోయాడు. ఆ సమయంలో తనకి విచిత్రమైన ఒక ఊహ కలిగింది. తన దగ్గరున్న ఈ పరిమళద్రవ్యాలన్నీ శివుడికి నివేదనచేస్తున్నట్టు. ఆ ఊహలో ఉండగానే తను ప్రాణాలు విడిచాడు. తన దగరున్న సర్వస్వాన్నీ భగవంతుడికి నివేదించినందుకు గానూ ఆ పరమేశ్వరుడి దయవల్ల అతనికి గొప్ప పుణ్యఫలం లభించింది. మరణించిన తనను యమభటులు నరకానికి తీసుకుపోయారు. అక్కడ యముడు అతని పాపపుణ్యాలని విచారించగా అతనికి చేసిన పాపాలకి గానూ ఘోరమైన నరక శిక్షలు విధించాల్సి ఉందని చిత్రగుప్తుడు చెప్పాడు. కానీ అతను చివరలో తనయావత్తూ ఆ పరమేశ్వరుడికి నివేదిస్తున్నట్టూ భావించినందుకు మూడు ఘడియల పాటూ ఇంద్ర పదవిని చేపట్టాల్సి ఉందంది అలా మూడు ఘడియలూ పూర్తయ్యాకా అతనిని నరకంలో శిక్షించవచ్చని చెప్పాడు. ఇదంతా విన్న ఆ పాపికి తను ఇన్నాళ్ళూ చేసినపనులెంత ఘోరమైనవో తెలిసింది. జన్మ చివరలో దేవుడికే అన్నీ దానం చేస్తున్నా అని అనుకోగానే ఇంత ఫలితం వచ్చింది, అలాంటిది తను నిజంగానే దానం చేస్తే ఎంత బాగుంటుందీ.. అనిపించింది. వారంతా ఎంతగానో సంతోషించి అతన్ని ఆశీర్వదించారు. మూడు ఘడియల కాలం ఐపోయిన వెంటనే ఇంద్రుడక్కడికి వచ్చాడు. ఐరావతం మొదలు పారిజాత వృక్షం వరకూ అన్నిటినీ ఆ వేశ్యాలోలుడు దానం చెయ్యడం తెలుసుకొని కోపగించుకొన్నాడు. ఇంతలో యముడూ అక్కడికి వచ్చాడు ఆ పాపిని మళ్ళీ నరకానికి వెళ్ళడానికి సిద్ధంకమ్మన్నాడు. ఐతే మరలా చిత్రగుప్తుడు అడ్డుచెప్పి అతను ఈ మూడు ఘడియలకాలంలో చేసిన పుణ్య ఫలితంవల్ల తను ఇక మీదట నరకానికి రానవసరం లేదనీ, మరు జన్మలో మహా చక్రవర్తిగా భూమి మీద జన్మిస్తాడనీ చెప్పాడు. తను మునుపు చేసిన పనులకి గానూ అసుర వంశానికి రాజౌతాడని చెప్పాడు. ఆ దాన ఫలితంగనే బలి చక్రవర్తిగా అవతరించి సాక్షాత్ శ్రీ మహా విష్ణువుకే మూడు అడుగుల రూపేణా మూడు లోకాలను దానం చేసిన పుణ్యాన్ని పొందాడు. చిరంజీవిగా పాతాళానికి రాజై నిలిచిపోయాడు...

## మందుబాబులకు జరిమానా

పరవాడ: పరవాడ మండలములో వివిద ప్రాంతములో మద్యం సేవించి వాహనము నడుపుతూ పట్టుబడిన 99మందికి అనకాపల్లి కోర్టు జరిమాన విదించిందనీ ట్రాఫిక్ సిఐ బంగారు పాప, ఎస్ ఐ రామక ృష్ణ తెలిపారు. దీనికిసంబందించి ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకా రము మండలములో వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహ నాలు నడుపుతూ పట్టుబడిన 99 మందికి 1000రూపాయాలు చొప్పున 99000 జరిమాన విదిం చిందనీ తెలి పారు. అనంతరము అయన విజయ భాను ప్రతినిదితో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనము నడు పుతూ పట్టుబడితె ఎంతటి వారికైనా జైలు తప్పదనీ హెచ్చరించారు.

## కోటవురట్లలో 280 మందికి ఇళ్ల స్థలాలు



కోటవురట్ల : కోట వురట్ల మండల కేంద్ర మైన కోటవురట్ల మేజర్ పంచాయతీ పరిధిలో 280 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయ డానికి లబ్ధి దారులను గుర్తించినట్లు కోటవురట్ల తహశీల్దార్ రామారావు తెలిపారు. శనివారం కోటవురట్ల పంచాయతీ పరిధిలో వేస్తున్న లేఅవుట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పంచా యతీ పరిధిలో ఎనిమిది రకాల ప్రభుత్వ భూములను సేకరించినట్లు తెలిపారు. ఈ భూముల్లో ఆరు లే అవుట్లను వేస్తున్నామన్నారు.మండలంలో మొత్తం 1568 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు.

## మహిళల రక్షణకు దిశ పోలీసు స్టేషన్

- దిశ ప్రేత్యక యాప్ - ఎండాడలో దిశ పోలీసు స్టేషన్

- దిశా పోలీస్ స్టేషన్, దిశ యాప్‌లపై అవగాహన - నగర పోలీస్ కమిషనర్ ఆర్కే మీనా



విశాఖ క్రైం: మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన దిశ యాప్ ఆపదలో ఉన్న మహిళలు ఉపయో గించుకో వలసిందిగా నగర పోలీస్ కమిషనర్ ఆర్కే మీనా తెలియజేశారు. రాజమండ్రిలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోనే తొలిసారిగా దిశ పోలీస్ స్టేషన్ ప్రారంభ కార్యక్రమాన్ని సి పి మీనా శనివారం ఉదయం పోలీస్ కమిషన రేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దిశ సంఘటన జరిగిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి మహిళల రక్షణ కోసం దిశ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదం చేశారు అని వివరించారు. విశాఖ నగరంలో నూత నంగా దిశ పోలీస్ స్టేషన్లు ఎండాడలో నిర్మిస్తున్నామని వారం రోజుల్లో ప్రారంభిం చనున్నట్లు తెలిపారు. ఈ స్టేషన్‌కు ఇద్దరు ఏసీపీలు, ఐదుగురు ఎస్సైలు, ఏ ఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుల్ 38 మంది, కానిస్టేబుళ్లులను కేటాయించనున్నట్టు ఆయన తెలిపారు. ఆపదలో ఉన్న మహిళ దిశ యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేస్తే సంఘటనా స్థలానికి రెండు మూడు నిమిషాల్లో పోలీసులు చేరుకొని ఆమెను రక్షిస్తారన్నారు. అదేవిధంగా దిశ కేసులో నిందితుల్ని అదుపులోకి తీసుకున్న 21 రోజుల్లో శిక్ష పడుతుందన్నారు. ఆదివారం నుండి దిశ యాప్ పనిచేస్తుందని ఆయన వెల్లడించారు. దిశా పోలీస్ స్టేషన్ ,దిశ యాప్ లపై పాఠశాలలో కళాశాలలో బాలికలకు, విద్యార్థినిలకు, మహిళా మిత్రులు, పోలీసులు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళల మిత్రులు, పాల్గొన్నారు.

## చంద్రబాబుకి మంచి బుద్ధి ప్రసాదించాలని..

### దేవునికి ప్రార్ధనలు చేసిన కె.కె.రాజు



అక్కయ్యపాలెం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరి పాలన వికేంద్రీకరణలో భాగంగా మూడు రాజ ధానులకు మద్దతుగా... విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వ ర్యంలో శనివారం 34వ వార్డు ఎన్‌హెచ్-5, తాటిచెట్లపాలెం పెద్ద ఆంజనేయ స్వామి గుడిలో చంద్రబాబుకి మంచి బుద్ధి ప్రసాదించాలని దేవునికి ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పైడి రమణ, చల్లా ఈశ్వరావు, సారిపల్లి గోవింద్, బి.వై. రావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కొణతాల రేవాతిరావు, హరిపట్నాయక్, ఆదిరెడ్డి అప్పారావు, యస్.పద్మారెడ్డి, కృష్ణంరాజు, కె.చిన్నా, ఖాదర్, ఆదిలక్ష్మి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

**DISTANCE EDUCATION**
A.U. డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో B.A, B.Com. అడ్మిషన్లు జరుగుచున్నవి మరియు డిగ్రీ రెగ్యులర్‌లో చదివి Discontinued లేదా Fail అయిన సబ్జెక్టులను నవంబర్‌లో పూర్తి చేసుకోవచ్చు.
అడ్మిషన్లు చివరి తేది : 24-02-20
90145 48285
78423 53237

**CHANGE OF NAME**
I, YENIKEPALLI MUTYALA ARUNA (Old name) W/o. KARIPALLI PRAKASH BABU, R/O.D.No-10-14, RAMALAYAM STREET, PIPPARA, GANAPAVARAM, WEST GODAVARI. Changing my name from YENIKEPALLI MUTYALA ARUNA (Old name) to KARIPALLI ARUNA (NEW NAME), henceforth I am being called as KARIPALLI ARUNA (NEW NAME) for all purposes.

**CHANGE OF NAME**
I,CHALLA ESWARAMMA ( Old Name ) W/o CHALLA NAGABHUSHANAM Residing at Flat No.504, DivyaJyothi residency, H.P.C.L.Colony, Opp Ramalayam, P.M.Palem, Chinagadhili Mandalam, Visakhapatnam-41 henceforth I am being called as C.RAMANAMMA (NEW NAME) W/o CHALLA NAGABHUSHANAM for all purposes.

# వైసీపీ నేతలు శివునికి ప్రత్యేక పూజలు



భీమునిపట్నం : వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్వాముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రతిపాదించిన పరిపాలనా వికేంద్రీ కరణ విధానాలను పార్టీ విద్యార్థి, యువజన విభాగాల్ ఆధ్వ్యంలో ప్రజల్లోకి విస్తృ తంగా తీసుకువెళ్ళే క్రమంలో చంద్రబాబుకి మంచి బుద్ధి ప్రసాదిం చాలని భీమిలిలో ప్రాచీన దేవాలయం అయినటు వంటి శివాలయంలో వైసీపీ నేతలు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి, అల్లిపిల్లి నర్సింగ రావు, కొండబాబు, గుండాసు మధు నాయుడు, కదిరి ఎల్లాజి, రామ సూరప్పాడు, మైలపల్లి లక్ష్మణ్ రావు, అప్పికొండ అప్పలనాయుడు, శిల్ల వంశీరెడ్డి, వై.హరి, కాసరపు ఎల్లాజి, గౌరి నాయుడు, స్వర్ణ లత, అప్పలరాజు వి.నరేంద్ర, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ళు అరెస్ట్

భీమునిపట్నం : భీమిలి మండలం మంగమారిపేట బీచ్ రోడ్డులో గుట్టు గా ఆడుతున్న పేకాట శిబిరం పై దాడి చేశారు. 5 గురు పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకుని వారివద్ద ఉన్న రూ.70, 910 ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు.

## పింఛన్ల పరిశీలనకు 17వరకు గడువు

నర్సీపట్నం : పలు రకాల కారణంగా నిలిచిపోయిన పింఛన్లకు పరిశీలన చేయించుకొని పునరు ద్ధరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎంపిడిఒ జయమాధవి తెలిపారు. మండలంలో వివిధ కారణాలతో నిలిచిపోయిన 523 మంది పింఛన్‌దారులు వెరిఫికేషన్‌కు శనివారం నుంచి 17 వరకు గడువు ఇచ్చిందని చెప్పారు. మండల కార్యాలయానికి రాకుండా గ్రామ సచివాలయాల్లోనే వెరిఫికేషన్ చేయించుకొని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించు కోవాలని సూచించారు.

అప్‌లోడ్ చేసిన పింఛన్లను ఈ నెల 19న సోషల్ ఆడిట్ నిర్వహి స్తామన్నారు. అర్హుల జాబితాను ఈ నెల 20న గ్రామ సచివాలయాల్లో ఈ నెల 20న గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## న్యాయ అవగాహన సదస్సు



పెద్దాపురం : జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా, పెద్దాపురం న్యాయస్థానాల పరిధిలో న్యాయ అవగాహన సదస్సు శనివారం ఉదయం 11గంటలకు నిర్వహించబడినది. ఈ సదస్సులో 4 బెంచీలకు సంబంధించిన న్యాయమూర్తులు పాల్గొని ప్రసంగించారు. సీనియర్‌సివిల్ జడ్జి రత్నకుమార్, 7వ అడిషినల్ జిల్లా జడ్జి ఆర్.జె.విశ్వనాధం, ప్రిన్సిపల్ జూనియర్‌సివిల్ జడ్జి సిహెచ్.సునందమ్మ, జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్నదేవిలు కక్షిదారులను ఉద్దేశించి ప్రసంగించారు. లోక్ అదాలత్‌లో ఇరుపక్షాల కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సమయం వృధా కాకుండా, సమన్వ యంతో సమస్యలు పరిష్కరించు కోవాలని న్యాయ మూర్తులు కోరారు.

బార్ అధ్యక్షులు వేదుల సుబ్రహ్మణం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్‌డివో మల్లి బాబు, జిల్లా మానవ హక్కుల అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, కక్షిదారులు పాల్గొన్నారు.

## నేడు చదరంగం, హాస్య పోటీలు

మాకవరపాలెం : ఉగాది పురస్కారాల్లో భాగంగా ఆదివారం విద్యార్థులకు ఉదయం చదరంగం, మధ్యాహ్నం హాస్య పోటీలు నిర్వహిస్తామని గౌతమి లలితా కళా శిక్షణ కేంద్రం అధ్యక్ష, కార్యదర్శులు రంగరాజు, శేషగిరిరావు, స్థానిక మెయిన్ పాఠశాలలో ఈ పోటీలు ఏర్పాటు చేశామన్నారు. దీనికి విద్యార్థులు, యువకులు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

## నేడు ఉచిత వైద్య పరీక్షలు

భీమునిపట్నం: ఆదివారం ఉదయం 9.30 గంలకు భీమిలి గంటస్థంభం స్టేజ్ వద్ద అనిల్ నీరుకొండ హాస్పిటల్ స్పెషలిస్ట్ డాక్టర్లచే అన్ని రకముల చికిత్సలకి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని, ఈ యొక్క కార్యక్రమం పట్టణ వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, బి.సి.సెల్.అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు ఆధ్వర్యంలో కె.వి.వి. ఉదయ్, జి. త్రినాధ్ సహకారంతో నిర్వహించ^బడుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 15 నుంచి జోగుంపేటలో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు

గొలుగొండ : మండలంలోని జోగుంపేటలో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు ఈ నెల 15న ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి ఉత్సవ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేపడుతున్నారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకకు పలు మండలాల నుంచి భక్తులు హాజరు కానున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## అలీవ్ రెడ్లీ తాబేలు డింభకాల సంరక్షణకే ఎన్టీపీసీ ముందంజ : సిజిఎం సుదర్శన్‌బాబు



పరవాడ : అలీవ్ రెడ్లీ తాబేలు డింభకాల సంరక్షణకై ఎన్టీపిసి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందనీ ఎన్టీసి సిజిఎమ్ సుదర్శన్ బాబు తెలిపారు. శనివారము పరవాడ మండలము ముత్యాలమ్మపాలెం గ్రామంలో గల బీచ్ లో 150అలీవ్ రెడ్లీ తాబేలు డింబకాలును సముద్రంలోనికి వదులుపెట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీపిసి సిజిఎం సుదర్శన్ బాబు దంపతులు హజరై వీళ్ళు చేతులు మీదగా సముద్రంలోనికీ వదులుపెట్టారు. అనంతరము సిజిఎం సుదర్శన్ బాబు మాట్లడుతూ ఎన్టీపిసి సియస్ అర్ కార్యక్రమంలో బాగంగా ఎన్టీపిసి మరియు ఎపి అటవీశాఖ కలిసి ఈకార్యక్రమం నిర్వహిస్తుందనీ తెలిపారు. దీనికోసము ఎన్టీపిసి సియస్ అర్ నిదిలునుండి ఖర్చు పెడతున్నామని తెలిపారు. బంగాళఖాతంలో ఉండేఅలీవ్ రెడ్లీ తాబేలు అంతరించుకుపోతున్నాయి. వీటిపరి రక్షణకు పర్యావరణ సంస్దలు ఐఖ్యరాజ్య సంస్దతో కలిసి పనిచేస్తున్నాయనీ తెలిపారు. ఎపి అటవీశాఖఈరాష్ట్రంలో నోడల్ ఏజన్సీగా ఉంది.దీంట్లో బాగంగా ఎన్టీపిసి ద్వారా ముత్యాలమ్మపాలెం బీచ్ లో సంరక్షణ కేంద్రంగా ఏర్పాటుచేసామనీ తెలిపారు. తాబేళ్లు సముద్రంలోని పాచిమెక్కలు, వివిదరకాలవ్యర్దపదర్దాలు తింటూ సముద్రం కలుషితము కాకుండా చూస్తాయనీ తెలిపారు. సముద్రంలోని అక్సిజన్ పెంచేందుకు ఇవీ ఎంతగానో తోడ్పడతాయనీ అన్నారు. అడ్డదిడ్డంగా ఉన్న సిగ్రాస్ ను తాబేల్లు తినడంలో సిగ్రాస్ బెడ్ ఏర్పాడుతుంది. సముద్రంలో ఉన్న జీవరాశులు బెడ్ పై గుడ్లుపెట్టి సంతానాన్ని ఉత్పత్తిచేస్తాయి. దీంతో మత్స్యసంపద పెరుగుతుందనీ తెలిపారు. ఈకార్యక్రమంలో పిఆర్వో మల్లయ్య, సియస్ అర్ సినియర్ జిఎమ్ అనంత్ జగన్నాద్ మరియు ఎన్టీపిసి అదికార్లు తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ సభ్యత్వ నమోదుపై అవగాహనా కార్యక్రమాలు



విజయనగరం : ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల్లో సభ్యత్వ నమోదుపై అవగాహనా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి బి.శ్రీహరిరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 95 ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో కూడా త్రిసభ్య కమిటీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. రూ.10 షేరుధనం కలిగిన సభ్యులు, షేరు ధనంను కనీసం రూ.300కు పెంచుకొని ఓటు హక్కు పొందేందుకు ఈ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొ న్నారు. ఆయా సంఘాల్లో చాటింపు వేయడంతో పాటుగా మొబైల్ ఆటోల ద్వారా కూడా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా సంఘాల్లోని సభ్యత్వ సమాచారాన్ని సంఘ కార్యాయాలతో పాటుగా, రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాల నోటీసు బోర్డుల్లో కూడా ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమాల్లో తనతో పాటుగా డివిజనల్ సహకారాధికారులు, సబ్ డివిజనల్ అధికారులు, పిఎసిఎస్ సిఇఓలు, గ్రామ వాలంటీర్లు కూడా పాల్గొంటున్నారని డిసిఓ శ్రీహరి తెలిపారు.



దక్షిణ నియోజకవర్గం, రామజోగిపేట, మహారాణిపేట, విశాఖపట్నంలో నివసిస్తూ మెదడులో కణుతుల వ్యాధితో బాధపడుతున్న లక్ష్మణరావుకి విఎంఆర్‌డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రివర్యులు జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలు) మంజూరు చేసిన ఎల్ఓసి (లెటర్ అఫ్ క్రెడిట్)ని ఛైర్మన్ ద్రోణంరాజు చేతులు మీదగా పేషెంట్ బంధువులకు అందజేస్తున్న దృశ్యం

## పాఠశాలలో సచివాలయం ఏర్పాటు చేయవద్దంటూ ఎమ్మెల్యే ఇంటి ముట్టడి



ఎమ్మెల్యే సతీమణి కళావతితో మాట్లాడుతున్న తల్లిదండ్రులు

నర్సీపట్నం : నర్సీపట్నం మండల పరిషత్ పాఠశాల (తురకబడి)లో సచివాలయంను ఏర్పాటు చేయవద్దంటూ ఆ పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ బట్టా నాగరాజు ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఇంటిని వద్ద ఆందోళన చేపట్టారు. వీరు ఆందోళన చేసే సమయంలో ఎమ్మెల్యే లేకపోవడంతో ఎమ్మెల్యే సతీమణి కళావతి ఇచ్చి ఆందోళనదారులతో మాట్లాడారు.

సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారంతా ఆందోళన విరమిం చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పాఠశాలలో సచివాలయం ఏర్పాటు చేయ నివ్వమని గతంలో ఎమ్మెల్యే హామీ ఇచ్చారని, కానీ ఇదేమి పట్టించుకోకుండా పాఠశాలలో సచి వాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున వెంటనే ఎమ్మెల్యే స్పందించి పాఠశాలలో సచివాలయాలను ఏర్పాటు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న నిరుద్యోగులకు ఉద్యోగ మేళా

నర్సీపట్నం : దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 10న నర్సీపట్నం ఎంఎల్ఎ-ఎస్ డిగ్రీ కళాశాల వద్ద జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని కళాశాల చైర్మన్ మీసాల సుబ్బన్న, ప్రిన్సిపాల్ పి.తాతబ్బాలు కోరారు. శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ఇంటర్, బిఎస్సీ(కెమిస్ట్రీ), ఎంఎస్సీ(కెమిస్ట్రీ) 2018, 2019, 2020లో పూర్తి చేసిన అభ్యర్ధులు తమ తమ ఒరిజినల్ ధృవ పత్రాలతో హాజరు కావాలన్నారు. నిరుద్యోగ (పురుషులు) పట్టభద్రులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరెన్ని వివరాలకు 9848135866, 6303701423 సంప్రదించాలని సూచించారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,116/- విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి కి చెందిన మామిడాల.మధుసూధన రెడ్డి తరపున రూ.1,00, 116/- విరాళమును జెట్టి.సతీష్ దేవ స్థానం పిఆర్వో కొండలరావు కి అందజేసి దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం మే 10వ తేదీన మామిడాల.మధుసూధన రెడ్డి కుటుంబ సభ్యుల పేరున అన్నదానం జరిపించవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను పిఆర్వో కొండలరావు అభినందించారు.

ఈ కార్యక్రమంలో సూపరిం టెండెంట్ దామెర.కృష్ణారావు,ఆర్వై.భాస్కర ప్రసాద్, జెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

డిఎస్పీ కె.ప్రవీణ్ కుమార్



విశాఖసిటీ : పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు సమర్ధవంతంగా తమ విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని డిఎస్పీ కె.ప్రవీణ్ కుమార్ హోం గార్డులకు సూచించారు. ఈ మేరకు కైలాష్‌గిరి ఎ.అర్ హెడ్ క్వార్టర్స్ వద్ద శనివారం ఉదయం నిర్వహించిన అవగాహన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసు శాఖలో హోంగార్డులు కీలకమన్నారు. ప్రజలతో స్నేహంగా మెలుగుతూ అవినీతికి దూరంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ విధులకే పరిమితం కాకుండా నిబంధనలు ఉల్లంఘించే వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు దృష్టి సారించాలన్నారు. విధులు ముగిసే వరకు యూనిఫాం తప్పని సరిగా ధరించాలన్నారు. నేరాలను అరికట్టడంలో ఉదాసీనత వద్దన్నారు. ఎక్కడైనా నేరం జరిగే అవకాశం ఉందని తెలిస్తే.. వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వృత్తిలో ఇష్టంగా కొనసాగితే మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు.విద్యార్హతలు పెంచుకుంటే ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు. డిటిసి అర్.ఐ.మురళీ కుమార్, రమణ, ఎస్ఐలు రమేష్, రామం విశ్రాంత ఎస్ఐ రమణ సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మిక వాడలో అధికారుల పర్యటన



భీమునిపట్నం : తగరపు వలస జ్యూట్ మిల్ క్వార్టర్స్‌లో శనివారం భీమిలి నియోజక వర్గం ఇంచార్జి ముత్తంశెట్టి మహేష్ ,జివిఎంసి అధికారులు, ఎలక్ట్రికల్, శానిటేషన్, వాటర్, హౌసింగ్, డి.ఇ,ఎ.ఇ లతో మిగతా అధికారు లతో పట్టణ నాయకులు తో ఇంచార్జ్ మహేష్ పర్యటించారు. కార్మిక వాడలో ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసు కున్నారు. అతి త్వరలోనే సమస్యలని పరిష్క రిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్య క్రమంలో పట్టణ భీమిలి పట్టణ నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి ఎస్. కరుణాకర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు,, జీరు వెంకటరెడ్డి,అల్లిపల్లి నర్సింగరావు, పిఎసి చైర్మెన్‌అక్కరమాని రాము నాయుడు, పందిరి విజయ్,జీరు సుజాత,వాసుపల్లి కొండబాబు, సీనియర్ నాయ కులు చిల్ల భాస్కర్ రెడ్డి, ఉప్పాడ నాగేశ్వరరావు, జి.వి.రమణ, కొప్పల రమేష్, చిప్పాడ వెంకటేష్,అక్కరమాని చినబాబు, చింత గుంట శివ, ప్రసన్న, రామిరెడ్డి, చిల్ల గణేష్ రెడ్డి, నాగిరెడ్డి, సాయిరెడ్డి, కె.వెంకట రావు, తెడ్లపు అప్పలరాజు, తదితర నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

**నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్**



మాట్లాడుతున్న నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

నాతవరం : అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శనివారం ఏపిపురం శివారు ఉప్పరగూడెం గ్రామంలో ఆయన పర్యటిం చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి 80 శాతం అమలు చేశా రన్నారు. ఇప్ప టికే రైతు భరోసా, అమ్మఒడి, పించన్ల పెంపు, డ్వాక్రా మహిళ లకు రుణాలు, కాపునేస్తం వంటి పథకాలతో ముఖ్యమంత్రి మంచి పేరు తెచ్చుకున్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంను అన్ని విధాలా అభివృద్ధిపరుస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పది మంది వైసీపీలో చేరారు. ఈ కార్య క్రమంలో వైసీపీ సీనియర్ నాయ కులు అంకంరెడ్డి జమీలు, పార్టీ మండల అధ్యక్షులు శెట్టి నూక రాజు, గన్నవరం పిఏసిఎస్ అధ్యక్షులు గొర్లె వరహాలబాబు, నాయ కులు పైల సునీల్, రెడ్డి సత్యనారాయణ, ముత్తా శివాజీ, సబ్బ వరపు వెంకునాయుడు, వగ్రి సత్యనారాయణ, వైసిపినాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలుష్యం కోరలలో పెద్దాపురం ప్రజలు



పెద్దాపురం : పెద్దాపురం పట్టణం చుట్టుప్రక్కల గల పలు పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యంపై ప్రజలు తీవ్ర భయాం దోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పెద్దాపురం ఆర్డీవో కార్యా లయంలో, ఎంఆర్‌ఓ, జిల్లా పొల్యూషన్ అధికారులు, పరిశ్రమల యజమానులు, రాజకీయ నాయకులు, కాలుష్యంతో ఇబ్బంది పడిన ప్రజలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాలు ష్యం అరికట్టి ప్రజల ఆరోగ్యం కాపాడాలని, ప్రజలు, రాజకీయ నాయకులు కోరారు. అయితే పరిశ్రమలు, కాలుష్యం అరికట్ట డానికి తీసుకున్న జాగ్రత్తల గురించి పొల్యూషన్ అధికారులు వివరించారు. అయినప్పటికి కాలుష్యం బారిన పడిన బాధి తులు, రాజకీయ నాయకులు సంతృప్తి చెందలేదు.

దీనికి తోడు ప్రస్తుతం పెద్దా పురం-వడ్డూరు రహదారిలో 'ఎఫెక్ట్' అనే రొయ్యల పరిశ్రమ కొత్తగా ప్రారంభించబడినది. ఈ పరిశ్రమ ద్వారా విడుదల చేసే మురికి నీరు, ఏలేరు కాలువలోకి రాగల దని, దీని ద్వారా చెత్త, రద్దు వలన పరిసర గ్రామాల ప్రజలు అనారోగ్యం భారిన పడే అవకాశం ఉందని అంటున్నారు. అసలే కాలుష్యం కోరలలో చిక్కుకున్న ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిఎడల చైనాలో వలే ఇక్కడ కూడా 'కరోనా' వ్యాధి బారిన పడే పరిస్థితులు ఏర్పడవచ్చునని ప్రజలు తీవ్ర భయభ్రాంతులు అవుతున్నారు.

# రాజ్యాంగంపై బీజేపీ దాడిని అందరూ ఖండించాలి

**దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బూసి వెంకట్రావు**




నర్సీపట్నం : మోడీ సర్కారు రాజ్యాంగంపై దాడి చేస్తోందని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బూసి వెంకట్రావు అన్నారు. శనివారం స్థానిక ఎన్జీవో హోమ్ నర్సీపట్నం ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎఎ, ఎన్‌ఆర్‌సి పేరుతో ప్రజల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తుంద న్నారు. స్వాతంత్రో ద్యమంలో కనీస పాత్రలేని మతోన్మాద ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగేతర శక్తిగా మారుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బ్రిటిష్ పాలకుల ప్రోద్బలంతోనే ఆర్‌ఎస్‌ఎస్ పుట్టిందన్నారు. దేశ పాలన ఆర్‌ఎస్‌ఎస్ ఛీఫ్ కనుసన్నల్లో జరుగు తుందన్నారు. ముస్లింలను దేశం నుండి తరమేయడానికి అమిత్‌షా, నరేంద్రమోడీలు కంకణం కట్టుకున్నారన్నారు. కార్మికుల హక్కుల కోసం 44 కార్మిక చట్టా లంటే వాటిని నాలుగుగా మోడీ మార్చేశారన్నారు. దేశంలోని యువతకు ఉపాధి కల్పనలో అట్టడుగు స్థాయిలో ఉండటం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు గుడాల రాంబాబు, మార్తి అప్పలరాజు, మండల నాయకులు యాదగిరి దాసు, ముక్కి రిషి, శేఖర్, మాకవరపాలెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగరం పంచాయతీ నుండి దుగ్గాడను వేరు చేయడంపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



ఎమ్మెల్యేను అభినందిస్తున్న ధర్మసాగరం గ్రామస్థులు

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం ధర్మ సాగరం పంచాయతీ నుండి దుగ్గాడను వేరు చేసినందుకు గాను శని వారం ధర్మసాగరం గ్రామస్థులు నర్సీ పట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తన క్యాంపు కార్యాలయంలో కలిసి కృత జ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పూలమాలతో సత్కరించారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ ఇళ్ల స్థలాల లబ్ధిదారుల ఎంపికలో వివక్ష చూపుతున్నారని, కావున మీరు వెంటనే న్యాయం చేయా లని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో ధర్మసాగరం వైసిపి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# 14, 15 తేదీల్లో అవంతిలో నైపుణ్య 2కె 20 జాతీయ సదస్సు




మాకవరపాలెం : మాకవరపాలెం మండలం తామరం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 14, 15 తేదీల్లో నైపుణ్య 2కె 20 జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు తెలిపారు. శనివారం ఈ సదస్సుకు సంబంధించిన పోస్టల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 14న మొదటి రోజు సదస్సుకు ఐఐటి భువనేశ్వర్ డైరెక్టర్ ప్రొ.రాజగోపాల్, ఎన్‌టిపిసి జనరల్ మేనేజర్ సుదర్శన్‌బాబు, రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరు అవుతా రన్నారు. 2వ రోజు సదస్సుకు ఏపి స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి, విశాఖ స్టీల్ ప్లాంట్ చైర్మన్ పికె.రథ్ సహ పలువురు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది గోవింద్, మనోహర్, అనిల్ కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## కోమటిచెరువులో స్వచ్ఛసేవ



విజయనగరం : విజయనగరం రింగురోడ్డు సమీపంలోని కోమటి చెరువు వద్ద శనివారం స్వచ్ఛసేవ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా చెరువు లోపలి గట్టు వైపు ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తా, చెదారాలను తొలగించారు. అదేవిధంగా చెరువు ఉత్తరం గట్టుపై ఉన్న ముళ్ల పొదలను తొలగించి, ప్లాస్టిక్ వ్యర్థాలను, ఇతర చెత్తను తీసివేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం అగ్నిమాపక కేంద్రం ఎస్‌ఎఫ్‌ఓ సత్తిరాజు, వారి సిబ్బంది, హరిత విజయనగరం కో-ఆర్డినేటర్ రామ్మోహన్, డాక్టర్ వెంకటేశ్వర్రావు, రోటరీక్లబ్ ప్రెసిడెంట్ రవి కె మండా, క్లబ్ సభ్యులు, మున్సిపల్ అధికారులు రవి, అంజిబాబు, శానిటేషన్ సిబ్బంది, ఉజ్వల రమేష్, ఎక్సైజ్ ఎస్ఐ చిన్నంనాయుడు, వంగపండు రవి, సూర్యనారాయణ, మొయిద అప్పారావు, ఫోర్ట్‌సిటీ స్కూల్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# ఎంవిజిఆర్ ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ



విజయనగరం : ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగ ఆధ్వర్యంలో డెంకాడ మండలం రఘుమండ గ్రామంలో ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా మహిళల రక్షణకై అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మహిళలకు ఆపద సమయాలలో ఏవిధమైన మానసిక దారుఢ్యం కలిగి ఉండాలి తద్వారా వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలి అనే అంశాలపైన, స్త్రీలకు ఉన్న హక్కులపైన, ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఇటీవల దేశంలో సంచలనం సృష్టించిన దిశా ఘటనపై ప్రభుత్వం అమలులోకి తెచ్చిన చట్టాన్ని ఒక షార్ట్ ఫిలిం రూపంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌జిఓ స్పార్క్ సొసైటీ అధ్యక్షులు పద్మనాభం, ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.సర్వారావు, ఎంవిజిఆర్ డీన్ స్టూడెంట్స్ మోహన్‌కుమార్‌లు గ్రామస్థుల ముందు ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు, కళాశాల సిబ్బంది, గ్రామస్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు.

# బాధితులకు సత్వర న్యాయం - దిశ చట్టం ధ్యేయం : జిల్లా ఎస్పీ బి.రాజకుమారి



విజయనగరం : రాష్ట్రంలో ప్రప్రథమంగా దిశ మహిళా పోలీసు స్టేషన్‌ను రాజమహేంద్రవరంలో ఎ.పి. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా దిశ మహిళా పోలీసు స్టేషను ప్రారంభోత్సవంను రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్‌లను వీడియో కాన్ఫరెన్సు ద్వారా అనుసంధానం చేసి, దిశ చట్టం, పోలీసు స్టేషన్‌ల ప్రారంభ ఉద్దేశ్యాన్ని రాష్ట్ర ముఖ్యమంతి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి తన ప్రసంగంలో వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన రెడ్డి మాట్లాడుతూ తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకరణ రోజునే తాను శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లుగా తెలిపారన్నారు. అందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళలపై నేరాలకు, అఘాయిత్యాలకు ఎవరూ పాల్పడినా వారిపై నిర్ధాక్షణ్యంగా చర్యలు చేపట్టేందుకు దిశ చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. తెలంగాణలో జరిగిన సంఘటన మన రాష్ట్రంలో పునరావృతం కాకుండా ఉండాలంటే దిశ చట్టంలాంటి కఠిన చట్టాలను అమలు చేయాల్సి ఉందన్నారు. ఈతరహా నేరాలకు పాల్పడిన నిందితులపై మనకు ఎంత కోపం ఉన్నప్పటికీ, వారిపై స్వేచ్ఛగా చర్యలు తీసుకోలేని పరిస్థితులు శాంతిభద్రతల పరిరక్షణలో మనకు ఉండవన్నారు. ఇటువంటి చర్యలు తీసుకోవడంలో చట్ట పరిధిలోనే మనం నడుచుకోవాల్సి ఉంటుంది. అలా జరిగినపుడు బాధితులకు త్వరితగతిన న్యాయం జరగదు. వీటిని దృష్టిలో పెట్టుకొని పోలీసుశాఖలో మహిళా పోలీసు స్టేషన్లను దిశ మహిళా పోలీసు స్టేషనులుగా మార్చి, బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా ఏడు పని దినాల్లో దర్యాప్తు, మరో 14 దినాల్లో న్యాయ విచారణ పూర్తి చేసి, నిందితులపై గరిష్టంగా ఉరిశిక్ష కూడా విధించే విధంగా దిశ చట్టాన్ని రూపొందించి, శాసన సభలో అమోదింపజేసి, చట్టంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. ఈ పోలీసు స్టేషనుల్లో ఒక డిఎస్పీ, ముగ్గురు ఎస్‌ఐలుతో సహా 36 నుండి 45మంది వరకు పోలీసు సిబ్బందిని నియమిస్తున్నామని, అందులో ప్రధానంగా మహిళా పోలీసు సిబ్బందినే వినియోగించనున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో ఎదగాలనే లక్ష్యంతో మహిళలకు 50శాతం రిజర్వేషనుతో నామినేటెడ్ పోస్టుల భర్తీకి, పథకాల అమలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

ఈ సందర్భంగా ఆపద సమయంలో మాట్లాడేందుకు వీలుకాని సమయంలో కూడా పోలీసుల సహాయాన్ని పొందే విధంగా ప్రత్యేకంగా రూపొందించిన ఎస్‌ఓఎస్ (దిశ) యాప్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. అదే విధంగా ప్రతీ పోలీసు స్టేషన్‌కు జిపిఆర్‌ఎస్‌తో అనుసంధానం చేసిన ప్రత్యేక వాహనాన్ని కూడా మంజూరు చేస్తున్నట్లుగా తెలిపారు. జిల్లా ఎస్పీ బి.రాజకుమారి మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయమే దిశ చట్టం యొక్క ముఖ్య ధ్యేయమన్నారు. మహిళల రక్షణకు అత్యధిక ప్రాధాన్యతను జిల్లా పోలీసుశాఖ మహిళలు, విద్యార్థినులకు భరోసా కల్పిస్తుందన్నారు. ప్రతీ మహిళ తమ భద్రత కొరకు ఎటువంటి ఆందోళన పడవద్దని, దిశ యాప్‌ను తమ మొబైలు ఫోనులు డౌన్‌లోడు చేసుకొని, తాము ఆపదలో ఉన్న సమయంలో పోలీసుల సహాయం కావాలనుకొన్నపుడు ఎస్‌ఓఎస్‌ను ప్రెస్ చేసినట్లయితే వారు ఉన్న లోకేషను, మొబైలు నంబర్ విజయవాడలో ఉండే దిశ కంట్రోల్ రూంకు చేరుకుంటుందని, అక్కడి నుండి మీకు అందుబాటులో ఉండే పోలీసు అధికారికి నేరుగా సమాచారం చేరవేయడం జరుగుతుందన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు మీరు సంఘటనా స్థలంకు కొద్ది నిమషాల్లోనే చేరుకొని, మీకు రక్షణగా నిలుస్తారన్నారు. ఎవరైనా మహిళలు రాత్రి సమయంలో గమ్య స్థానం చేరడంలో ఇబ్బంది ఎదుర్కొంటే డయల్ 100, 112కు కాల్ చేస్తే రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు వారిని ఉచితంగా దిశ వాహనంలో గమ్యస్థానం లేదా సురక్షిత ప్రాంతానికి చేర్చనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతీ ఒక్కరూ దిశ చట్టం గురించి, వారికిరక్షణగా నిలిచే పోలీసుల ఫోన్ నంబర్లు గురించి తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆపదలో ఉన్నవారికి పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకొనేలోగా అందుబాటులో ఉన్న పౌరులు మహిళలను రక్షించుట తమ సామాజిక బాధ్యతగా భావించి వారికి రక్షణగా నిలవాలన్నారు. పట్టణంలో ఉన్న మహిళా పోలీసు స్టేషను ప్రజలకు కొంచెం దూరంగా ఉన్నందున ప్రజలందరికి అందుబాటులో ఉండే విధంగా పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్మించడం జరిగిందన్నారు. ఈదిశ పోలీసు స్టేషన్ భవనంలో కౌన్సిలింగ్ రూం, చంటి పిల్లలకు తల్లులు పాలిచ్చేందుకు ప్రత్యేక గదిని, క్రష్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దిశ చట్టం కఠిన శిక్షణ ఉంటాయన్న విషయాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు చెప్పాలన్నారు. మహిళల పట్ల అఘాయిత్యాలకు పాల్పడినా, ఫోనుల్లో వేధించిన, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా, కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి హెచ్చరించారు.

ఈవీడియో కాన్ఫరెన్సులో జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, అదనపు ఎస్పీ ఎన్.శ్రీదేవీరావు, ఒఎస్‌డి జె.రామ మోహనరావు, ఎస్బీ డిఎస్పీ సి.ఎం.నాయుడు, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఎస్బీ సిఐలు ధనుంజయ నాయుడు, జి.రాంబాబు, విజయనగరం 1వ పట్టణ సిఐ ఎర్రంనాయుడు, ఆర్‌ఐలు శ్రీహరిరావు, శంకర్, మహిళా సంరక్షణ కార్యదర్శులు, మహిళామిత్ర సభ్యులు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# విశాఖలో షూటింగ్ ఆనందము.. ఆహ్లాదము..

**సోలో బ్రతుకే సో బెటరూ సినిమా షూటింగ్**

**కొద్ది రోజులుగా విశాఖలో నే షూటింగ్**

**మే 1న విడుదలకు సిద్ధం**

**హీరో సాయి ధర్మ తేజ్**



విశాఖపట్నం :: అందమైన నగరం విశాఖలో షుటింగ్ ఆహ్లాదాన్ని ఆనందాన్ని ఇస్తుందని సినీ హీరో సాయి ధర్మ తేజ్ పేర్కొన్నారు. విశాఖ నగరంలో సాయిధర్మ తేజ నటిస్తున్న సోలో బతుకే సో బెటర్ షుటింగ్ గత 20 రోజులుగా జరుగుతోంది. శనివారం కైలాసగిరి కొండపై కొన్ని సన్నివేశాలు చిత్రీకరించిన తరువాత ఫిషింగ్ హార్బర్ వద్ద మరో సన్నివేశాన్ని చిత్రీకరించారు అనంతరం చిత్ర యూనిట్ ఫిషింగ్ హార్బర్ వద్ద విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు సమావేశంలో ధర్మ తేజ మాట్లాడుతూ విశాఖ ఎంతో అందమైననగరం అన్నారు.

తను హీరో అయిన తరువాత మొదటిసారి విశాఖలో షుటింగ్ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు విశాఖ నగరంలో గల అన్ని ప్రాంతాలను ఈ చిత్రంలో చూపించడం జరుగుతుందని తెలిపారు డైరెక్టర్ కొత్త వారైనప్పటికీ ఈ సినిమాను ఎంతో పట్టుదలతో తీశారు అని సాయి ధర్మ తేజ తెలిపారు. అయితే ఈ సినీ హీరోయిన్ ఎంతో చక్కగా ఆ ప్రతిభను కనబరుస్తున్నారు అని పేర్కొన్నారు. ఆమె తెలుగులో మాట్లాడుతుంటే తనకు ఆశ్చర్యం కలిగింది అన్నారు ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.

మరికొద్ది రోజులు విశాఖలోనే షుటింగ్ ఉంటుందని తెలిపారు మే 1న సినిమా విడుదల చేస్తామని తెలిపారు. డైరెక్టర్ మాట్లాడుతూ తన జీవితంలో తను అనుభవించిన షోలో బ్రతుకు నే సినిమాగా మలిచాను అని చెప్పారు హీరోయిన్ మాట్లాడుతూ అంటే తనకు ఎంతో ప్రేమ అని తెలిపారు సమావేశంలో ప్రొడక్షన్ మేనేజర్ పాల్గొన్నారు.

# ఘనంగా కశింకోట గౌరీ పరమేశ్వరుల ఉత్సవం



అనకాపల్లి: ప్రఖ్యాతి గాంచిన కశింకోట గౌరీ పరమేశ్వరుల ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. వేకువ జామునుంచి వస్తున్న భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, దాడి రత్నాకర్ , ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, మండల అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీనివాసరావు, గొర్లి సూరిబాబు, తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వీరిని ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందజేసారు. మండలం నలుమూలల నుండి వస్తున్న భక్తులతో కశింకోట ప్రాంతం సందడిగా కనిపించింది. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పాపాహోం వార్షికోత్సవ వేడుకలు

**పాల్గొన్న జివిఎంసి కమిషనర్ సృజన**




విశాఖ సిటీః సూర్యాబాగ్ దరి పోలీస్ రిజర్వ్ బ్యారెక్స్ క్వార్టర్స్‌లో గల పబ్లిక్ మరియు పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ పాపాహోం ప్రాంగణంలో పాపాహోం 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జివిఎంసి కమిషనర్ డా॥ జి.సృజన హాజరై జ్యోతిని వెలిగించి పాపాహోం వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె పాపాహోం బాలబాలికలనుద్దేశించి ప్రసంగిస్తూ పాపాహోంలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థి దశ ఎంతో విలువైందని, దానిని వృధా చేసుకోకుండా సద్వినియోగపరచుకొని ఉత్తమ విద్యార్థులుగా రాణించాలన్నారు. పాపాహోం చైర్మన్ రాజీవ్ కుమార్ మీనా మాట్లాడుతూ నగర ప్రముఖులు మరియు దాతల సహకారంతో పాపాహోం చక్కగా నడుస్తుందని తెలిపారు. పాపాహోం అభివృద్ధికి సహకరిస్తున్న కమిటీ సభ్యులను ప్రశంసించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.రంగారెడ్డి, గౌరవ అతిథులుగా సిఎంఆర్ షాపింగ్ మాల్ అధినేత మావూరి వెంకటరమణ, మోలానా అమీరుద్దీన్ మొలక్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. పాపాహోం అధ్యక్షులు పి.సత్యనారాయణ, పాపాహోం కార్యదర్శి టి.హేమచంద్రరావుల సారథ్యంలో వార్షికోత్సవం జరిగింది. పాపాహోం బాలబాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాంశాలు అందరినీ ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పి.సత్యనారాయణ, సంస్థ కార్యదర్శి టి. హేమచందర్, పాపాహోం ప్రతినిధులు డి.సూర్యప్రకాశరావు, పి.వెంకటేశ్వరరావు, ఎండి. షంషుద్దీన్, స్వరాజ్యలక్ష్మి, పాపాహోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 10న జాతీయ బోద వ్యాధి నివారణ దినోత్సవం

కాకినాడ: డి.ఇ.సి మాత్రలు ఇవ్వద్దు ఇంటిల్లో వెద్దాం నోట్లో అనే నినాదంతో జిల్లా నుండి బోద వ్యాధిని తరిమికోట్లాలని ఉద్దేశ్యంతో ఫిబ్రవరి 10వ తేదిన జాతీయ బోద వ్యాధి నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫైలేరియా వైద్యఅధికారి డా.ఎన్.సుమతీ దేవి తెలిపారు.శనివారం నాడు కాకినాడ జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయం నందు ఈ నెల 10వ తేదిన బోద వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా పాత్రికేయలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డా.ఎన్.సుమతీ దేవి మాట్లాడుతూ జిల్లాలో వున్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఒక మోతాదు డి.ఇ.సి మరియు ఆల్ బెండజోల్ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదిన పి.హెచ్.సి పరిధిలో వున్న ప్రతి ఇంటింటికి వచ్చి ఫైలేరియా మాత్రలు మింగించడం జరుగుతుందన్నారు.జిల్లా వ్యప్తంగా మొత్తం 50 లక్షల జనాభాలో 48 లక్షలు మరియు ఏజెన్సి ప్రాంతం నుండి 5 లక్షల జనభాను లక్ష్యంగా నిర్ణయించుకుని పి.హెచ్.సి , మరియు మున్సిపాల్ సిబ్బందితో ఈ కార్యక్రమం జయప్రదం చేసే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ మాత్రలు గర్భణి మహిళలు,రెండేళ్ల వయస్సు లోపు వున్నపిల్లలు,ఇతర తీవ్రరుగ్మతలు నుండి బాధపడేవారు వేసుకోకూడదన్నారు. డి.ఇ.సి మాత్రలు పరగడుపున కాకుండా ఎదైన అల్పాహారం తినిన తరువాత వేసుకోవాలని ఆమె తెలిపారు. 10వ తేదిన ఎవ్వరైన తప్పిపోయిన 11,12 తేదిలో కూడా ఈ మాత్రలు మింగించడం జరుగుతుందన్నారు. 2 నుండి 5 సంవత్సరాలు వయసు గల వారు డి.ఇ.సి ఒక మాత్ర,అల్బెండజోల్ 1 మాత్ర,6 నుండి 14 సంవత్సరాల వయసు గల వారు డి.ఇ.సి. 2 మాత్రలు, అల్బెండజోల్ ఒక మాత్ర వేసుకొవాలన్నారు.అదే విధంగా 15 సంవత్సరాలు ఆ పైన వయసు వున్న వారు డి.ఇ.సి మాత్రలు మూడు అల్బెండజోల్ ఒక మాత్ర మింగలన్నారు.డి.ఇ.సి మాత్రలు మింగాలని,అల్బెండజాల్ చప్పరించాలని ఆమె తెలిపారు.అందరి సహకారంలో జిల్లాను ఫైలేరియా రహిత జిల్లాగా తీల్చిదిదే విధంగా కృషి చేయ్యాలన్నారు. ఈ సమావేశంలో ఎంట్ మాలజిస్ట్ సినియర్ బి.రామారావు, డా. .ప్రభాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న ఉమామహేశ్వరి దేవి కళ్యాణమహోత్సవాలు



దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లిలో గత నాలుగు రోజుల నుంచి శ్రీ ఉమామహేశ్వరి దేవి (తీర్థ )కల్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. బిస్మ ఏకాదశి నాడు బుధవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఆదివారం అమ్మవారి ఊరేగింపుతో ముగియనున్నాయి. మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించు కున్నారు.ఐదు రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ వేదిక వద్ద పలు సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం చివరి తీర్థం కావడంతో భక్తులు, బంధువులు రద్దీ పెరుగుతుంది. రాత్రికి గ్రామ పురవీధుల్లో ఆలయ కమిటీ సౌజన్యంతో ఆయా వీధి కమిటీల సహకారంతో భారీ సైటింగ్ లతో పలు సాంస్క ృతిక కార్యక్రమాలు జరుగుతాయి. అదే విధంగా మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా స్థాయి ఎడ్ల బళ్ళు పరుగు ప్రదర్శన జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు హాజరై ఈ పోటీల్లో గెలిపొందిన విజేతలకు భారీ నగదు బహుమతులు అందజేయనున్నారు. ఈ ఉత్సవాన్ని గ్రామ ప్రజలు విజయవంతం చేయాలని ఉమా మహేశ్వరీ దేవి ఆలయ కమిటీ కోరింది .

# వి.ఆర్.సి.ఎమ్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో ఉద్యోగాలు సాధించిన ఆదిత్య విద్యార్థులు

కాకినాడ: స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల విద్యార్థులు విజనరీ రెవెన్యూ సైకిల్ మేనేజ్‌మెంట్ (వి.ఆర్. సి.ఎమ్) సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో చక్కని ప్రతిభ కనబరచి 13మంది ఉద్యోగాలు సాధించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలోవిజనరీ రెవెన్యూ సైకిల్ మేనేజ్‌మెంట్ (వి.ఆర్.సి.ఎమ్) సంస్థ వారిచే క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిగాయి. ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలలలో బయోసైన్స్ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్న ఈ ఇంటర్వ్యూలలో 13మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని డా॥బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. విజనరీ రెవెన్యూ సైకిల్ మేనేజ్‌మెంట్ (వి.ఆర్. సి.ఎమ్) సంస్థ హెచ్.ఆర్. ప్రతినిధి కె. హరిప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో బి.ఎస్సీ లైఫ్‌సైన్స్ విద్యార్థులు 8 మంది,ఎమ్.ఎస్సీ లైఫ్‌సైన్స్ విద్యార్థులు ఐదుగురు ఉద్యోగానికి ఎంపికయ్యారు. డిగ్రీ మరియు పీ.జి అర్హతతో మెడికల్ కోడింగ్ ఉద్యోగాలకు ఎంపికైన ఈ విద్యార్థులకు 1,80,000 రూపాయల వార్షిక వేతనం లభిస్తుందని నిర్వాహకులు తెలియజేసారు. ఈ సందర్భంగా డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు నాయుడు మాట్లాడుతూ ఆదిత్య కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకే కాకుండా పీ.జి చేస్తున్న విద్యార్థులకు కూడా క్యాంపస్ ఇంటర్వ్యూలలో అవకాశం కల్పించి పరిశోధనతో పాటు ఉద్యోగాల కల్పనకు అవకాశం కలిగిస్తున్నామని అన్నారు. లైఫ్‌సైన్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనపరిచే విద్యార్థులు పాల్గొన్న ఈ ఇంటర్వ్యూలలో రాత పరీక్ష, మౌఖిక పరీక్షలు నిర్వహించి ఎంపిక చేశారు. ఆదిత్య విద్యార్థులకు ప్రత్యేకంగా అందిస్తున్న క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ఎంతగానో ఉపకరించిందని ఎంపికైన విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా॥ నల్లమిల్లి శేషారెడ్డి ,సెక్రటరీ నల్లమిల్లి కృష్ణ దీపక్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు , ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ రసాయన శాస్త్ర అధ్యాపకులు కె. నాగు మరియు కళాశాల అధ్యాపక బృందం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# ఎన్‌టిఎస్‌ఈలో శ్రీచైతన్య విద్యార్థుల విజయ బావుటా



అమలాపురం : కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎపి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎన్‌టిఎస్‌ఈ-2020 పరీక్షలలో స్థానిక అమలాపురం శ్రీ చైతన్య-1 నుంచి మట్టా మోహన్ అభిలాష్-6, కుసుమ హృతిక్ రాజేష్-6, మంగిపూడి వంశీప్రణీత్-15 ర్యాంకులతో కోనసీమ పరిసర ప్రాంతాలలో ఏ ఒక్క పాఠశాల సాధించని విధంగా శ్రీ చైతన్య పాఠశాల విజయం సాధించిందని ఈ విజయం పాఠశాల అవలంభిస్తున్న విద్యావిధానం, ఉపాధ్యాయుల కృషి ఫలితమని ఆర్ఐ శ్రీనివాస్ తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను పూలమాలలో సత్కారించారు. ప్రిన్సిపాల్ శ్రీమతి వసు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో జరిగే ఏ పరీక్షకైనా శ్రీచైతన్య చిరునామాగా మారిందని ఆశించారు. పాఠశాల నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలు విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్తున్నాయని అన్నారు. శ్రీచైతన్య అవలంభిస్తున్న ప్రత్యేక విధివిధానం వలన ఎక్కడ లేనటువంటి విధంగా 78 శాతం విద్యార్థులు శ్రీచైతన్య నుంచి ఎంపికయ్యారని చైర్మన్ బిఎన్.రావు మరియు సీమమేడమ్ తెలియజేశారు. విద్యార్థులు ఈ ర్యాంకులను సాధించడానికి కారణమైన ఉపాధ్యాయ బృందాన్ని ఎజీఎం-వైఎన్ఎస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ టి.శ్రీనివాస్, సి బ్యాచ్ ఇన్‌ఛార్జ్ జి.శ్రీనివాస్, డిప్యూటీ డీన్ జానకిరామ్ 10వ తరగతి ఇన్‌ఛార్జ్ ఎం.ప్రసాద్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్‌టిఎస్ఇలో తమ కుమారులను ర్యాంకుల పంట పండించిన శ్రీచైతన్య యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉత్సవాల్లో అప్రమత్తంగా ఉండండి

**- ట్రాఫిక్ ఆంక్షలను పాటించండి**

**- దేవరాపల్లి ఎస్ఐ పి నరసింహమూర్తి**



దేవరాపల్లి: మండల కేంద్రం దేవరాపల్లిలో శ్రీ ఉమామహేశ్వరి దేవి (తీర్థ) కళ్యాణ మహోత్సవాలు చివరి రోజు ఆదివారం ఉత్సవాల్లో భక్తులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పి. నరసింహమూర్తి అన్నారు. ఈ మహోత్సవాలు తిలకించేందుకు వచ్చిన భక్తులు ట్రాఫిక్ ఆంక్షలను పాటించి మీ విలువైన ఆభరణాలు, వస్తువులు, జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, వాహన రాకపోకలకు అంతరాయం కలగకుండా, నిర్దేశించిన స్థలంలో వాహనం లు నిలపాలని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనచోదకులు సహకరించాలని తెలిపారు.

ఈ ఉత్సవాల్లో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఎక్కడ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విశ్వ శాంతికై 9,10,11లలో పీఠంలో మహా సభలు

**శ్రీవిశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి డా॥ఉమర్ ఆలీషా**

కాకినాడ/ పిఠాపురం: ప్రతి ఒక్కరిలో ఆధ్మాత్మికతను అలవరచేందుకే పీఠం ద్వారా అనేక ఆధ్యాత్మిక,సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగతుందని శ్రీ విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి డా.ఉమర్ ఆలీషా అన్నారు.తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలోగల పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రతకు,విశ్వ శాంతి స్థాపనకు, సుభప్రదమైన జీవన విధానానికి, జీవ వైవిధ్య పరిరక్షణకు ఈనెల 9,10,11తేదీలలో శ్రీవిశ్వ విజ్ఞాన విధ్యా ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో సభలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నవమ పీఠాధిపతి డా॥ఉమర్ ఆలీషా అన్నారు.

# బోదవ్యాధి నివారణకు సహకరించాలి

**జిల్లా ఫైలేరియా అధికారిణి డా.సుమతీ దేవి**




కాకినాడ: జాతీయ బోదవ్యాధి దినోత్సవం సందర్భంగా ఈనెల10న జిల్లా వ్యాప్తంగా బోదవ్యాధి నివారణా మందులు మింగించడం జరుగుతందని జిల్లా ఫైలేరియా అధికారిణి డా.సుమతీ దేవి పిలుపునిచ్చారు.జిల్లా వైద్యశాఖాధికారి కార్యాలయంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ బోదవ్యాధి నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత నివారణా మందులు మింగించే కార్యక్రమం చేపడుతుందని,అందులో భాగంగా ఈకార్యక్రమం 10వ తేదీ ఉదయం 8 గంటలకు కాకినాడ కొండయ్యపాలెం అర్బన్ హెల్త్ సెంటర్ నందు జిల్లా కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉచిత పంపిణీకి తగిన ఏర్పాట్లు చేసామని డిఇసి, అల్బెండజోల్ మాత్రలను ఆయా కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు.10 బృందాలు ఉచిత పంపిణీని పర్యావేక్షిస్తాయని తెలిపారు. రెండు సం॥లలోపు చిన్న పిల్లలు గర్భిణీ స్త్రీలు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు ఈ మందులు మింగరాదని అలాగే పరగడుపునే మందులు వేసుకోరాదన్నారు.ఫైలేరియా నివారణకు ప్రజలంతా సంవత్సరానికి ఒకసారి డిఇసి మాత్రలు మ్రింగాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు.కార్యక్రమంలో డా.పి.రామారావు,డా.ఐ.ప్రభాకర్ పాల్గొన్న కార్యక్రంలో కరపత్రాలు ఆవిష్కరించారు.

# ధర్మ లింగేశ్వర స్వామీ చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు

**యలమంచిలి ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తి రాజు**



అచ్యుతాపురం : ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతు యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు ( కన్నబాబురాజు ) శనివారం అచ్యుతాపురంకు దగ్గరలో ఉన్న శ్రీ ధర్మ లింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివ ృద్ధి చెందాలని మూడు రాజధానులను ఎర్పాటు చేస్తున్నారన్నారు .మూడు రాజధానులను అడ్డుకుంటున్న చంద్రబాబును ఆ దేవుడే మార్చాలన్నారు . ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు ( రాము ), డి ఎస్ ఎన్ రాజు (బుజ్జి ) , ద్వారపురెడ్డి బాబ్జి , దేశంశెట్టి శంకరరావు, పిన్నంరాజు వాసు , వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు .

# లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్ సభ్యులచే వస్త్రాలు అందజేత



కాకినాడ రూరల్ : "ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో కొద్ది మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం అలవరచుకోవాలని డా. అడ్డాల సత్యనారాయణ అన్నారు. స్థానిక ఎపిఐఐసి కాలనీలో క్లబ్ సభ్యుడు లయన్ నల్లం భాస్కర్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్ సభ్యులచే వస్త్రాలు అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడం అలవరచుకుంటే సమాజంలో ఆకలి భాధ ,పేదరికాన్ని నిర్మూలించవచ్చని అన్నారు.క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ రోజు 50 మంది మహిళలకు చీరలు పంచిపెట్టామని ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో లయన్ ఎస్‌విఎం చంద్రశేఖర్, లయన్ కుమార్, లయన్ రవికుమార్, లయన్ సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

### తవ్వవానిపాలెంలో సింహాద్రి అప్పన్న కళ్యాణోత్సవానికి

## తరలివెళ్లిన అప్పన్న ప్రచార రథం



సింహాచలం/ సబ్బవరం: గ్రామీణ ప్రాంతాలు సశ్య శ్యామలంగా ఉండాలని, లోకక ల్యాణార్థమై మహిమాన్వితమైన శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవం విశాఖ రూరల్ సబ్బవరం మండలంలోని తవ్వవాని పాలెం గ్రామంలో నిర్వహించుటకు బోకం శ్రీనివాస్ యూత్ సభ్యులు ఏర్పాట్లను ఘనంగా నిర్వహిస్తున్నారు. బోకం శ్రీనివాస్ (నెం. 9 శ్రీనివాస్)... విశాఖ మహానగరంతోపాటు రూరల్ ప్రాంతంలోని అన్ని గ్రామాలకు సంఘ సేవకునిగా, ఆధ్యాత్మికవేత్తగా సుపరిచితుడే. స్వతహాగా బోకం శ్రీనివాస్ సింహాద్రప్పన్నకు భక్తుడు కావడంతో స్వామి వారి సేవకు ఇప్పటికే లక్షలాది రూపాయల విలువైన వివిధ రకాల విరాళాలు అందజేశారు. అటువంటి బోకం శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో నేడు మహామాఘి (మాఘ పౌర్ణమి) సందర్భంగా స్వామి వారి కల్యాణం తన స్వగ్రామమైన తవ్వవానిపాలెంలో అంగరంగ వైభవంగా జరిపించుటకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను బోకం శ్రీను యూత్ సభ్యులు నిర్వహించారు. ఈ క్రమంలో శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారి ప్రచార రథం సబ్బవరం తవ్వవానిపాలెంనకు శనివారం మధ్యాహ్నం 3:30 నిం.లకు బయలుదేరి వెళ్లి అక్కడ సాయంత్రం 6 గం.లకు నిర్వహించు కళ్యాణ మహోత్సవంలో పాల్గొనున్నట్లు ఆలయ అధికారులు తెలియజేశారు.

ఈ రథంతో పాటుగా అర్చక స్వాములు, ఇతర సిబ్బంది పాల్గొని కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.



అప్పన్న కల్యాణానికి ఏర్పాటు చేసిన కల్యాణ మండపం

# దేశభక్తిని పెంచే సరికొత్త విద్యా విధానం రావాలి

## గీతం ఛాన్సలర్ పుస్తక ఆవిష్కరణలో భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు




సాగర్‌నగర్: దేశభక్తిని పెంచే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ హితానికి ఉపయోగించే సత్తాకలిగిన యువతరాన్ని తయారు చేసే సరికొత్త విద్యా విధానం రావాలని భారత ఉప రాష్ట్రపతి ఎమ్.వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు జీవిత కథ "ఎఛైల్డ్ ఆఫ్ డెస్టినీ-ఏన్ ఆటో బయోగ్రఫీ" పుస్తక ఆవిష్కరణ సభకు శనివారం తేది:8-2-2020న భారత ఉపరాష్ట్రపతి ముఖ్యఅతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి ఎమ్.వెంకయ్యనాయుడు మాట్లాడుతూ సమాజంలో విలువలు తగ్గి ఆదర్శాలు కనుమరుగౌతున్న ప్రస్తుత కాలంలో సొంత కుటుంబాన్ని వదులుకొని దేశం పట్ల అభిమానంతో 88 ఎళ్ళ వయుస్సులోను గాంధీ మార్గంలో ప్రయాణిస్తున్న ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు అర్ధవంతమైన జీవితాన్ని గడుపుతున్న విజ్ఞాన ఖని అని ఉప రాష్ట్రపతి ప్రశంసించారు. ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు వంటి ఉన్నత వ్యక్తిత్వం గల వ్యక్తుల జీవిత కథ నేటి యువతరాన్ని ప్రభావితం చేయగలదని పేర్కొన్నారు.

రానున్న 35 సంవత్సరాల వరకు ప్రపంచానికి నైపుణ్యం గల మానవ వనరులను అందించే శక్తి దేశానికి ఉందన్నారు. దేశ ప్రజలలో 65శాతం యువ జనాభా ఉందని వీరే భారత దేశానికి బలమైన శక్తి అని ఉప రాష్ట్ర పతి పేర్కొన్నారు. ప్రకృతిని, దేశ సంస్కృతిని ప్రేమించ గలిగితే ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందన్నారు. పోటీ ప్రపంచంలో యువత వీలైనన్ని భాషలు నేర్చుకోవాలని, సానుకూల దృక్పధం, దేశభక్తితో ఉన్నత వ్యక్తిత్వాన్ని కలిగి ఉండాలన్నారు. యువతకు నిర్ధేశించిన పధకాలు మరింత వేగవంతంగా అమలు జరిగితే అద్భుత ఫలితాలు లభిస్తాయన్నారు. ప్రస్తుత ఆర్థిక మాంద్యం తాత్కాలికమైనదని త్వరలోనే దీనిని అధికమించి ప్రపంచంలో రెండు అతి పెద్ద ఆర్ధిక శక్తిగా భారత దేశం నిలుస్తుందన్న ఆశా భావం వ్యక్తం చేశారు. కేంధ్ర ప్రభుత్వం దేశంలోని 100 అగ్ర శ్రేణి విశ్వవిద్యాలయాల ద్వారా ఆన్‌లైన్ విధానంలో ఉన్నత విద్యను గ్రామీణ ప్రాంతాలకు తీసుకు వెళ్ళాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు.నూతన విద్యా విధానంపై ఏర్పాటైన కస్తూరి రంగన్ కమిటి సూచనలు ప్రయోజన కారిగా నిలవగలవన్న ఆశాభవం వ్యక్తం చేశారు. భారత పార్లమెంటులో ఆమోద ముద్ర పడుతున్న చట్టాలను పూర్తిగా చదివి ప్రతి ఒక్కరు అర్ధం చేసుకోవాలని సూచించారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు మాట్లాడుతూ సత్యం, అహింస మార్గాల ద్వారా ప్రపంచ శాంతి, ప్రగతి సాద్యపడుతుందన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలు పక్కన పెట్టి సమాజ హితం కోసం పాటు పడడం అన్న గాంధీ సిద్ధాంతం ప్రతి భారతీయుడికి ఆదర్శం కావాలన్నారు. ప్రతి ఒక్కరి జీవితం వారి చేతిలోనే ఉంటుందని అందుకే విధి వంచితులుగా కాక విధి ప్రేరేపితులుగా నిలవాలని ఆకాంక్షతో తన జీవిత చరిత్రను పుస్తక రూపంలో తెచ్చినట్లు తెలిపారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ విలువలుతో కూడిన అధునాతన విద్యా విధానం అమలు చేయాలన్నదే గీతం లక్ష్యం అని అందుకు ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు వంటి ఉన్నత మేధావి వర్గం సలహాలుతో ముందుకు వెళుతున్నామన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ నేపద్యం నుంచి వచ్చి ఉన్నత స్థానాలకు ఎదిగిన భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వంటి వ్యక్తులను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఎమ్.శ్రీనివాస్‌రావు ప్రత్యేక అతిధిగా పాల్గోన్నారు.గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధర రావు, ప్రో-వైస్ ఛాన్సలర్‌లు, డాక్టర్ సి.వి.రావు, ప్రొఫెసర్ కె. శివప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, ఉన్నతాధికారులు పాల్గోన్నారు.




































VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com